## యువతకు ఉపాధి కల్పించడమే ఎన్డీఏ ప్రభుత్వ లక్ష్యం -ఎమ్మెల్సీ డాక్టర్ కంచర్ల

**కుప్పం పెన్ పవర్, సెప్టెంబర్ 4:**

కుప్పం నియోజకవర్గంలోని నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించడమే ఎన్డీఏ ప్రభుత్వ లక్ష్యమని తెలుగుదేశం పార్టీ కుప్పం నియోజకవర్గ సమన్వయ కమిటీ చైర్మన్ ఎమ్మెల్సీ డాక్టర్ కంచర్ల శ్రీకాంత్ అన్నారు . బుధవారం శాంతిపురం మండల పరిధిలోని రాళ్లబుదుగురు ప్రభుత్వ జూనియర్ కళాశాల సమీపంలో ఈ జెడ్ ఐ మార్ట్ కంపెనీ ప్రైవేట్ లిమిటెడ్ బెంగళూరు వారి ఆధ్వర్యంలో స్వయం ఉపాధి పై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎమ్మెల్సీ డాక్టర్ కంచర్ల శ్రీకాంత్ ,కడా ప్రాజెక్ట్ డైరెక్టర్ వికాస్ మర్మత్, టిడిపి కుప్పం నియోజకవర్గ ఇన్చార్జి పీ.ఎస్ మునిరత్నం , మండల పార్టీ అధ్యక్షుడు విశ్వనాథ నాయుడు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ డాక్టర్ కంచర్ల శ్రీకాంత్ మాట్లాడుతూ... గ్రామ పరిధిలోనే ఆదాయం, ఉపాధి కలిగేలాగా ఒక నూతన కార్యక్రమాని తీసుకొచ్చేందుకు కృషిచేసిన కడా పిడి డైరెక్టర్ వికాస్ మర్మత్ ని ఈ సందర్భంగా అభినందించారు. ఆంధ్ర రాష్ట్రాన్ని పేదరికం లేని రాష్ట్రంగా చేయడమే రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు లక్ష్యమన్నారు. పేదరిక నిర్మూలన కోసం సీఎం చంద్రబాబు పి-ఫోర్ కార్యక్రమాన్ని తీసుకొచ్చినట్లు వివరించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి ఆదేశానుసారం పి-ఫోర్ కార్యక్రమాన్ని పైలెట్ ప్రాజెక్టుగా కుప్పం నియోజకవర్గంలో ప్రారంభిస్తున్నట్లు తెలిపారు. గడిచిన మూడు రోజులుగా వరద బాధితులకు నేనున్నా అంటూ భరోసా ఇస్తూ... రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పనిచేస్తున్నారని ఇలాంటి ముఖ్యమంత్రి భారత దేశంలోనే మరెవరు లేరని కొనియాడారు. చంద్రబాబు లాంటి ముఖ్యమంత్రి నాయకత్వంలో పనిచేయడానికి తాము గర్వపడుతున్నామన్నారు. దేశం గర్వించదగ్గ ముఖ్యమంత్రి కుప్పం ఎమ్మెల్యే కావడం మన అదృష్టమని, కుప్పం రూరల్ డెవలప్మెంట్ అథారిటీ ని తీసుకువచ్చి సంవత్సరానికి రూ. 200 కోట్లు కుప్పం నియోజకవర్గ అభివృద్ధికి నిధులు కేటాయించడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. కార్యక్రమంలో ఆర్డీవో శ్రీనివాసరాజు, టిడిపి నేతలు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

పెన్ పవర్
ప్రకాశం
బాపట్ల | | నెల్లూరు




## కందుకూరు మున్సిపాలిటీలో
# రచ్చ రచ్చ

### మేనేజర్, జూనియర్ అసిస్టెంట్ బాహాబాహీ

**కందుకూరు పెన్ పవర్, సెప్టెంబర్ 4**

ఏపీలో మున్సిపల్ ఉద్యోగుల మధ్య అక్కడక్కడా గొడవలు బైటపడుతున్నాయి. పిఠాపురం మున్సిపల్ అధికారులు గొడవ మరువకముందే కందుకూరు మున్సిపాలిటీలో మరో ఘటన చోటుచేసుకుంది. పెండింగ్ ఫైల్లు క్లియరెన్స్ చేయవలసిన విషయంలో మేనేజర్, జూనియర్ అసిస్టెంట్ మధ్య గొడవ మొదలైంది. అదికాస్త తారాస్థాయికి వెళ్ళి కొట్టుకునే వరకు దారితీసింది. ఫుల్లుగా మద్యం మత్తులో ఉన్న జూనియర్ అసిస్టెంట్ వారి బంధువు ఇష్టానుసారం రెచ్చిపోయినట్టు సమాచారం. మేనేజర్ ను పిడిగుద్దులు గుద్ది చొక్కా చించి కాలర్ పట్టుకుని అతని సీటు నుండి బయటకు లాగినట్టు తెలిసింది. ఘటనతో నివ్వెర పోయిన కార్యాలయం సిబ్బంది వారిని బలవంతంగా పక్కకు తప్పించారు. గొడవ శృతిమించడంతో మున్సిపల్ అధికారులు పోలీసులను పిలిపించారు. కార్యాలయానికి చేరుకున్న పోలీసులు మద్యం మత్తులో ఉన్న అధికారి, అధికారి బంధువును పోలీసు స్టేషనుకు తీసుకు వెళ్ళారు.

**మూడు రోజుల ముందు కూడా ....:** మూడు రోజుల క్రితం కూడా ఓ పాత కాంట్రాక్టర్ ఇద్దరు మున్సిపల్ అధికారులపైకి దురుసుగా వెళ్ళి నానా హంగామా చేసాడని సమాచారం. కార్యాలయం పైన ఉన్న ఆఫీసులోకి వెళ్ళి ఆ అధికారిని నానా మాటలు మాట్లాడి ఆ అధికారికి వార్నింగ్ ఇచ్చాడని తెలిసింది. పోతూపోతూ కింద ఆఫీసులో మరో అధికారి కూడా ఫుల్లుగా వార్నింగ్ ఇచ్చి కార్యాలయంలో ఎలా పని చేస్తారో చూస్తా అంటూ సవాళ్లు చేసాడని తెలుస్తుంది.

# అపరిశుభ్ర సవారి

## విప్పగుంట రహదారి







**కందుకూరు పెన్ పవర్, సెప్టెంబర్ 4**

మున్సిపాలిటీ పరిధిలోని విప్పగుంట రోడ్ రామానాయుడునగర్ నందు గత నెలరోజుల నుండి చెత్త సేకరణ క్రమబద్ధంగా జరుగుట లేదు అని కాలనీ వాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. విసిగి వేసారిన నగర వాసులు ఇళ్లలో చెత్తను వీధుల్లో ప్రధాన రహదారి ఐన విప్పగుంట రోడ్డు ప్రక్కన పోసి అపరిశుభ్రతకు ఆలవలంగా తయారు చేస్తున్నారు. కుక్కలు పందులు చేరి చెత్తను చిందర వందర చేయటమే కాకుండా ప్రజలను భయ భ్రాంతులకు గురి చేస్తున్నాయి. రహదారి వెంట ప్రతిరోజూ వందలాది మంది ద్విచక్ర వాహన దారులు పాదచారులు ప్రయాణిస్తుంటారు. రహదారి అసౌకర్యంతో పాటు రోడ్డు ప్రక్క పడేసిన వ్యర్థ పదార్థాల దుర్గంధం అక్కడ చేరిన కుక్కలు పందులను చూసి భీ తావహులు అవుతున్నారు. నగరవాసులు ఫిర్యాదు చేయటానికి ప్రజా ఫిర్యాదు వేదిక గత సోమవారం శలవు కారణంగా రద్దు కావడం ఈ సోమవారం సదరు నెంబరు కు ఫిర్యాదు చేసిన ఇంతవరకు స్పందించక పోవటం నగర వాసులకు ఇబ్బంది కరంగా మారింది. సమస్య పరిష్కారం కోసం ఉన్నత అధికారులకు ప్రతిరోజూ పిర్యాదు చేయలేమని, వచ్చేది వర్షా కాలం కావటం సీజనల్ వ్యాదులు ప్రబలే అవకాశం వుందని ఆప్రాంత ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఉన్నతాధి కారులు ఈ అసౌకర్యాన్ని గమనించి వెంటనే చర్యలు తీసుకోవాలని రామానాయుడునగర్ వాసులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

## హైవే రోడ్డుతో
# అన్నీ అవస్థలే..!!

### ప్రమాదాలకు నిలయంగా రోడ్ల దుస్థితి నడవాలంటే నరకాన్ని చూస్తున్న ప్రజలు

### “పట్టించుకోని సంబంధిత అధికారులు



**వలేటివారిపాలెం పెన్ పవర్ సెప్టెంబర్ 04**

వర్షాకాలం ప్రారంభమైన నేపథ్యంలో చినుకు పడితే చాలు గ్రామీణ రోడ్లు బురదమయం అయిపోతున్నాయి. గ్రామీణ ప్రాంతాలలో ఉన్న మట్టి రోడ్లు కొట్టుకుపోయి రోడ్ అంతా కుంటలు గా మారుతున్నాయి. అయ్యవారి పల్లి లో కొత్తరోడ్డు కోసం ఉన్న సిమెంట్ రోడ్డు మొత్తం తొలగించడం సైతం గుంతలు ఏర్పడి అద్వానంగా మారడంతో వర్షప నీరు నిలిచి కుంటలను తలపిస్తున్నాయి. దీంతో గ్రామీణ ప్రజలు ఆ రోడ్లలో నడవాలంటే నరకయాతన పడుతున్నారు. అడుగు పెట్టాలంటే అవస్థలు పడాల్సిందే అన్న కోణంలో రోడ్లు ఏర్పడినప్పటికీ పనులు చేయాల్సిన అధికారులు ఏ మాత్రం పట్టించుకోకపోవడంపై అంతర్యం ఏమిటని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. ఇటు ప్రయాణికులకు రోడ్లపై ద్విచక్ర వాహనదారులు ఎన్నో సందర్భాల్లో ఈ రోడ్డు పై బోర్ల పడ్డారు. వాహనాలు వెళ్లాలంటే అధ్వానంగా మారిందని స్థానికులు ఆందోళన చెందుతున్నారు. అక్కడక్కడ గుంతలు ఏర్పడడంతో వాహనాలు నడిపేందుకు వాహన చోదకులు తీవ్ర అసౌకర్యానికి గురవుతున్నామని వాపోతున్నారు. బండి దగ్గర రోడ్డుపై గుంత ఏర్పడి వర్షపు నీరు చేరడంతో దుర్గంధం వెదజల్లుతుంది. రోడ్డు పైవేసిన డస్ట్ మొత్తం వర్షానికి ఫోటో పోవడంతో రోడ్డు మొత్తం గుంతలు గుంతలు గా ఉంది. వానొస్తే బురద.. ఎండొస్తే దుమ్ము ధూళి తో నరకవేదన తప్పడం లేదని గ్రామస్థులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. సంబంధిత అధికారులు పట్టించుకోకపోవడం పై స్థానిక ప్రజలు ఆగ్రహానికి గురవుతున్నారు. ప్రస్తుతం కురుస్తున్న వర్షాలకు ఆనవాళ్లు కోల్పోయి నడిచేందుకు వీలు లేకుండా రోడ్లు గుంతల మయమయ్యాయి. దీంతో ప్రయాణికులు రోడ్లపై వెళ్లాలంటే భయపడుతున్నారు. సంబంధిత అధికారులు పట్టించుకోకపోవడంపై ఆంతర్యం ఏమిటని ప్రశ్నిస్తున్నారు.




# ప్రజల సమస్యల పరిష్కార వేదికగా బజాపా


## ప్రతి ఒక్కరూ బీజేపీ సభ్యత్వం పొందాలి -ప్రతి ఒక్క కార్యకర్త కష్టపడి పనిచేయాలి











**పెన్ పవర్ స్టాఫ్ రిపోర్టర్ బాపట్ల సెప్టెంబర్ 4:**
ప్రజల సమస్యల కు భారతీయ జనతా పార్టీ ప్రత్యేక పరిష్కారం చూపుతుందని బిజెపి రాష్ట్ర నాయకుడు,ఉమ్మడి గుంటూరు జిల్లా మాజీ శాసనమండలి సభ్యులు అన్నం సతీష్ ప్రభాకర్ అన్నారు. బుధవారం బాపట్లలోని జిల్లా భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని పార్టీ నాయకులతో కలిసి ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ నేతృత్వంలో రాష్ట్ర అధ్యక్షురాలు మాజీ కేంద్రమంత్రి దగ్గుబాటి పురందేశ్వరి ఆదేశాల మేరకు రాష్ట్రవ్యాప్తంగా అన్ని బిజెపి పార్టీ కార్యాలయాలలో ప్రతిరోజు పార్టీ నాయకులు అందుబాటులో ఉంటూ ప్రజల సమస్యలను సేకరిస్తూ వారి సమస్యలు పరిష్కరించడమే లక్ష్యంగా ముందుకు సాగుతారని ఆయన తెలిపారు.ప్రధానంగా భారతీయ జనతా పార్టీపై ప్రజలలో మరింత నమ్మకం చేకూరేలా ప్రతి కార్యకర్త కష్టపడి పని చేయాలన్నారు.వివిధ శాఖల ప్రభుత్వ కార్యాలయాలలో వివిధ పనులపై బిజెపి నాయకులు వద్దకు వచ్చే ప్రజల సమస్యలను సంబంధిత శాఖ అధికారులతో మాట్లాడి వారి సమస్యను పరిష్కరిస్తే అటువంటి వారందరూ కూడా బిజెపి పార్టీకి బలమైన కార్యకర్తల్లా ఉంటారని వివరించారు. భారతీయ జనతా పార్టీలో సభ్యత్వం తీసుకున్న ప్రతి ఒక్కరు కూడా ఎంతో గర్వంగా ఉండాలని, తాను కూడా రెండోవ సారి సభ్యత్వం తీసుకున్నానని తనకెంతో గర్వంగా ఉందని చెప్పారు. జిల్లా పార్టీ అధ్యక్షుడు లక్ష్మీనారాయణ ఆధ్వర్యంలో బాపట్ల జిల్లాలో నియోజకవర్గాలలోని అన్ని వార్డులలో,అన్ని పంచాయతీలలో, అన్ని గ్రామాలలో అత్యధికంగా పార్టీ సభ్యత్వాలు చేయించాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు.బాపట్ల జిల్లా ప్రధాన కేంద్రంలో ప్రధాన రహదారి వెంబడి జిల్లా పార్టీ కార్యాలయం ఏర్పాటుకు,పార్టీ బలోపేతం కోసం కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా పార్టీ అధ్యక్షుడు యార్లగడ్డ లక్ష్మీనారాయణ,మాజీ ఎమ్మెల్యే దారా సాంబయ్య,బిజెపి యువమోర్చ అధ్యక్షుడు కృష్ణ చైతన్య,పట్టణ అధ్యక్షుడు మామిడి రమేష్,కొర్రా రామకృష్ణ, జగన్నాథ శాస్త్రి,అనిల్,బాబు నాగేంద్ర ఉన్నారు.

# పొదిలి నగర పంచాయతీ కమిషనర్‌గా శ్రీనివాసులు

**పొదిలి, పెన్ పవర్ సెప్టెంబర్ 4**



పొదిలి నగర పంచాయతీ కమిషనర్ గా పి శ్రీనివాసులు నియమితులయ్యారు ఈ మేరకు ఆయన బుధవారం నాడు తన ఉద్యోగ బాధ్యతలను చేపట్టారు ఈ సందర్భంగా కమిషనర్ శ్రీనివాసులు మాట్లాడుతూ పొదిలి నగర పంచాయతీ పరిధిలో పారిశుద్ధం పట్ల ప్రత్యేక దృష్టి సారిస్తామని, అలాగే ప్రజలకు నీటి సరఫరా విషయంలో కూడా ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటామని చెప్పారు.

# పొదిలి కమిషనర్‌కు సిబ్బంది సత్కారం



**పొదిలి, వెన్ పవర్ సెప్టెంబర్ 4**
పొదిలి నగర పంచాయతీ నూతన కమిషనర్ గా బుధవారం నాడు ఉద్యోగ బాధ్యతలు చేపట్టిన శ్రీనివాసులును సిబ్బంది శాలువా, పూలదండతో సత్క రించి, తమ శుభాకాంక్షలు తెలియజేశారు కమిషనర్ శ్రీనివాసులు సత్కరించిన వారిలో శానిటరీ ఇన్స్పెక్టర్ మారుతి రావు, అసిస్టెంట్ ఇంజనీర్ భూపాల్ రెడ్డి, సురేంద్ర, శ్రీకాంత్ రెడ్డి తదితరులు ఉన్నారు.

# ఉత్తమ ఉపాధ్యాయురాలుగా సుజాత

**పొదిలి, పెన్ పవర్ సెప్టెంబర్ 4**



ఉత్తమ ఉపాధ్యాయురాలుగా కందుల సుజాత ఎంపికయ్యారు ఆమె పొదిలి బాలుర ఉన్నత పాఠశాలలో నిర్వహించిన జిల్లా స్థాయి సైన్స్ ప్రాజెక్ట్ ప్రదర్శనల ద్వారా ఉత్తమ ఉపాధ్యాయురాలుగా ఎంపికయ్యారు సుజాత మండలంలోని కుంచేపల్లి, తుమ్మగుంట పాఠశాల లో కూడా ఉపాధ్యాయురాలుగా విధులు నిర్వర్తించారు ప్రస్తుతం ఆమె కొనకనమిట్ల మండలంలోని సిద్దవరం గ్రామంలోని గల ప్రభుత్వ పాఠశాలలో ఉపాధ్యాయురాలుగా పనిచేస్తున్నారు గత రెండు సంవత్సరాల కాలంలో సుజాత మార్కాపురం రేడియో స్టేషన్ లో ప్రోగ్రాం కూడా ఇవ్వడం జరిగింది. ఒంగోలులో జరగనున్న గురు పూజోత్సవ సభలో సుజాత ఉత్తమ ఉపాధ్యాయురాలుగా అవార్డు అందుకోనున్నారు ఉత్తమ అవార్డు అందుకోబోతున్న సుజాతను ఉపాధ్యాయులు, గ్రామస్తులు, శ్రేయోభిలాషులు ప్రత్యేకంగా అభినందించారు.

# లో ఓల్టేజ్ సమస్యకు శాశ్వత పరిష్కారం

**వలేటివారిపాలెం పెన్ పవర్ సెప్టెంబర్ 04**



లో ఓల్టేజ్ సమస్య లేకుండా విద్యుత్ ట్రాన్స్ఫార్మర్ లు ఏర్పాటు చేయడం జరుగుతుందని విద్యుత్ శాఖ ఏఈ మధుబాబు తెలిపారు. మండలంలోని బడేవారిపాలెం, రోళ్ళపాడు, వీరన్నపాలెం, పోలినేని పాలెం, కాకుటూరు గ్రామాల్లో సమస్య ఉన్నట్లు గుర్తించి ఉన్నతాధికారులకు నివేదికలు పంపినట్లు తెలిపారు. ఉన్నతాధికారులు వర్క్ ఆర్డర్ ను రిలీజ్ చేయడంతో పైన తెలిపిన గ్రామాల్లో ట్రాన్స్ఫార్మర్ లు బిగించి లో ఓల్టేజ్ సమస్యను శాశ్వతంగా తొలగించ బడిందని చెప్పారు. రానున్న వేసవిని దృష్టిలో ఉంచుకొని ముందస్తు చర్యలు తీసుకోవడం జరిగిందన్నారు . టిడి బడ్జెట్ రాగానే కందుకూర్ డివిజన్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, వలేటివారిపాలెం ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు పరిధిలోని మిగిలిన గ్రామాలకు అవసరమైన మిగతా ట్రాన్స్ఫార్మర్‌లు రెండు నెలల్లో బిగించడం జరుగుతుందని తెలిపారు.

# వినాయకుడి విగ్రహ ఏర్పాట్లకు అనుమతులు తప్పనిసరి: గిద్దలూరు అర్బన్ సీఐ సురేష్

**గిద్దలూరు పెన్ పవర్ సెప్టెంబర్ 4**
వినాయక చవితి పండుగ సందర్భంగా ఎవరైన వారి వార్డుల్లో, బజారులలో గ్రామాలలో వినాయకుడు విగ్రహాలు ఏర్పాటు చేసుకోవాలంటే పట్టణ పోలీసు వారి నుంచి ముందస్తుగా అనుమతి తప్పనిసరిగా తీసుకోవాలని సిఐ సురేష్ తెలిపారు. వినాయక మండపం ఏర్పాటు కోసం ప్రజలు అగ్నిమాపక శాఖ, పురపాలక శాఖ, విద్యుత్ శాఖ పోలీసు శాఖల నుంచి నిరభ్యంతర పత్రం పొంది ప్రజలు సుఖ సంతోషాలతో వినాయక చవితి పండుగ జరుపుకోవాలని ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావు లేకుండా వినాయక చవితి పండగ జరుపుకోవాలని గిద్దలూరు అర్బన్ సీఐ సురేష్ ప్రజలకు వివరించారు.




# చిన్నారుల ఆరోగ్యమే ధ్యేయం -సూపర్వైజర్ సుజాత

**పుల్లల చెరువు పెన్ పవర్ సెప్టెంబర్ 4**



పుల్లల చెరువు మండలం కొమరోలు గ్రామంలోని అంగన్వాడీ కేంద్రంలో పౌష్టికాహార వారోత్సవాలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ సూపర్వైజర్ సుజాత మాట్లాడుతూ రాబోయే తరాలు ఆరోగ్యంగా జీవించాలంటే పౌష్టికాహారం తప్పనిసరి. ఈ విషయం అందరికీ తెలియజేయడానికి ప్రతి ఏటా సెప్టెంబర్ నెలలో పోషక ఆహార వారోత్సవాలు నిర్వహిస్తున్నారనీ ఆమె అన్నారు. పిల్లలలో పోషకాహార సమస్యలపై, దీర్ఘకాలిక వ్యాధులపై అవగాహన అవగాహన కలిగి ఉండాలి. పిల్లలకు 7 నెలల నుంచి జావలు, కూరగాయాలు, పండ్ల గుజ్జుగా చేసిన ఆహార పదార్థాలను రోజుకు రెండుసార్లు శిశువుకు 250 మిల్లీ లీటర్ల చొప్పున అందజేయాలని, అదేవిధంగా 11 నెలల లోపు చిన్నారులకు ఆహారం గుజ్జుగా చేసి రోజుకు మూడు దఫాలుగా 250 మిల్లీలీటర్ల చొప్పున అందించాలని సూపర్ వైజర్ అన్నారు. శరీరం పెరుగుదలకు, గుండె పని, శరీర ఉష్ణోగ్రత మొదలైనవాటికి తగినట్లు ఆహారం అందిస్తూ ఉండాలని విటమిన్ ఎ లోపం వలన రేచీకటి, కార్నియల్ క్యూరోసిస్ వ్యాధుల నివారణకు పాలు, పాలపదార్థాలు, ఆకు కూరలు, పసుపు పచ్చ కూరగాయలు, క్యారెట్, గుమ్మడి తీసుకోవాలి అని అన్నారు. ఇనుము లోపం వలన వచ్చే అనేమియా వ్యాధి నివారణకు ఎర్రటి మాంసం, గుడ్లలోని పసుపు, ధాన్యాలు, ఆకుకూరలు, శనగలు, నువ్వులు, చిక్కుళ్లు, పప్పులు, బెల్లం, డ్రై ఫ్రూట్స్, మొలకెత్తిన పప్పు ధాన్యాలు తీసుకోవాలి. అయోడిన్ లోపంతో వచ్చే గ్రంథివాపు వ్యాధి నివారణకు అయోడిన్ ఉన్న ఉప్పును మాత్రమే ప్రతి రోజు తీసుకోవాలి. ప్రస్తుత పరిస్థితుల్లో పోషకాహార సమస్యలు రాకుండా తల్లులను అప్రమత్తం చేయాలి అని ఆమె అన్నారు.ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు, ఆయాలు,సిహెచ్ఓ శ్రీకాంత్, ఏఎన్ఎం ముబినా, ఆశా వర్కర్లు, సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

# ముఠా కార్మికులకు సంక్షేమ బోర్డును ఏర్పాటు చేయాలి

## సిఐటియు జిల్లా అధ్యక్షులు కాలం సుబ్బారావు






**గిద్దలూరు పెన్ పవర్ సెప్టెంబరు 4**
హమాలి ముఠా కార్మికులకు సంక్షేమ బోర్డును ఏర్పాటు చేయాలని సిఐటియు జిల్లా అధ్యక్షులు కాలం సుబ్బారావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం సిఐటియు కార్యాలయం నందు మార్బుల్, టైల్స్, పిఓపి, నాపరాళ్ళు ముఠా కార్మికుల సమావేశం ఏ శ్రీకాంత్, ఓ రమేష్ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో సిఐటియు జిల్లా అధ్యక్షులు కాలం సుబ్బారావు పాల్గొని మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా వివిధ పట్టణాలలో హమాలీ కార్మికులు ఇస్తారంగా ఉన్నారని ఈ కార్మికులకు అందరికీ భవన నిర్మాణ కార్మికుల తరహాలోనే హమాలీ ముఠా కార్మికులకు సంక్షేమ బోర్డును ఏర్పాటు చేయాలని ఆ సంక్షేమ బోర్డు ద్వారా కార్మికులకు గుర్తింపు కార్డులు, ప్రమాద బీమా ,పెన్షన్ ఇతర సంక్షేమ పథకాలు అమలు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి టి ఆవులయ్య మాట్లాడుతూ గిద్దలూరు పట్టణంలో దాదాపు వివిధ ముఠా పనులు చేసుకునే హమాలీ కార్మికులు 500 మంది పైగా ఉన్నారని వీరందరికీ గుర్తింపు కార్డులు కార్మిక శాఖ నుండి ఇవ్వాలని, కార్మికులు పనుల నిమిత్తం అడ్డాల మీదకు వచ్చినప్పుడు వారికి షెడ్లు లాంటివి ఏర్పాటు చేయాలని, మంచినీళ్లు మౌలిక సౌకర్యాలు ఏర్పాటు చేయాలన్నారు. హమాలీలకు సంక్షేమ బోర్డు ఏర్పాటుకై వివిధ హమాలి పని చేసే కార్మికులందరూ ఐక్యం కావాలని అన్నారు. హమాలి కార్మికుల సమస్యలపై ఈనెల 10వ తేదీన మండల తాసిల్దార్ కార్యాల దగ్గర ధర్నా జరుగుతుందని ఈ ధర్నాలో హమాలీ కార్మికులందరూ పాల్గొని జయప్రదం చేయాలని అన్నారు. ఈ సమావేశంలో మార్బుల్, టైల్స్, పిఓపి, నాపరాళ్ళు, ముఠా కార్మికులు ఏ రామయ్య, ఎస్ మస్తాన్, బి రామయ్య తదితరులు పాల్గొన్నారు.

# వినాయక చవితిని పర్యావరణహితంగా జరుపుకోవాలి

## పట్టణ జనవిజ్ఞానవేదిక అధ్యక్షులు తోట వెంకటేశ్వర్లు

**కావలి : పెన్ పవర్ న్యూస్ సెప్టెంబర్ 4**



వినాయక చవితి పండుగను పర్యావరణహితంగా జరుపుకోవాలి జన విజ్ఞాన వేదిక పట్టణ అధ్యక్షులు తోట వెంకటేశ్వర్లు విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఏడాదీ గణపతి నవరాత్రులను అత్యంత వేడుకగా జరుపుకునే ప్రజలు వీధి వీధి కూడలులలో అతిభారీ వినాయక విగ్రహాలను పర్యావరణానికి హాని కలిగించే ప్లాస్టర్ ఆఫ్ పారిస్,ఇతర హానికర రసాయనాలు కలసిన విగ్రహాలను పోటీగా ఏర్పాటు చేసుకుని 5 నుండి 9 రోజులదాకా కమిటీలుగా ఏర్పడి కోలాహలంగా జరుపుతుంటారని, ప్లాస్టర్ ఆఫ్ పారిస్ ఇతర పర్యావరణానికి కీడు కలిగించే వివిధ రసాయనాలతో తయారుచేసే విగ్రహాల నుండి మనం పీల్చే ప్రాణవాయువు,ఆక్సిజన్ ను కలుషితం చేసే ప్రమాదముందని, అలాగే విగ్రహాలను తాకినపుడు మరీముఖ్యంగా నిమజ్జనం చేసే నదులు బావులు చెరువులు చివరకు సముద్రంతో సహా విషతుల్యం అవుతుందన్నారు.భక్తి కన్న ప్రాణం మిన్న ప్రాణం మీదకు తెచ్చుకునే పద్ధతులను మానేయాలి కాబట్టి ప్రజలు తమ ఇళ్లవద్ద వీధి కూడళ్లలో వినాయక చవితి పూజకు పర్యావరణ హితం కలిగించే మట్టి వినాయక ప్రతిమలనే తెచ్చుకుని పూజలు చేసుకుని తమ ఆరోగ్యాలను సమాజం ఆరోగ్యాన్ని కాపాడాలన్నారు.

# వినాయక మండపాలకు పోలీసు అనుమతి తప్పనిసరి

## పొదిలి పోలీసు సర్కిల్ ఇన్స్పెక్టర్ వెంకటేశ్వర్లు

**పొదిలి, పెన్ పవర్ సెప్టెంబర్ 4**




వినాయక చవితి పండుగ సందర్భంగా వినాయక విగ్రహాల ఏర్పాటు మండపాలకు తప్పనిసరిగా పోలీసుల అనుమతి పొందాలని పొదిలి పోలీసు సర్కిల్ ఇన్స్పెక్టర్ టి వెంకటేశ్వర్లు చెప్పారు వినాయక చవితి పండుగను ప్రశాంత వాతావరణంలో, ఆనందోత్సవాలతో జరుపుకోవాలని సీఐ వెంకటేశ్వర్లు కోరారు ఎటువంటి రాగద్వేషాలకు తావు లేకుండా పండుగను ఆహ్లాదకరమైన వాతావరణంలో జరుపుకోవాలని ఆయన సూచించారు వినాయక చవితి పండుగను పునస్కరించుకొని ఎటువంటి అల్లర్లు, గొడవలకు పాల్పడి నా, అటువంటి వారిపై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటామని పోలీసు సర్కిల్ ఇన్స్పెక్టర్ వెంకటేశ్వర్లు హెచ్చరించారు.

# పొదిలి మునిసిపల్ కమిషనర్ ను కలసిన కాపు సంఘం నాయకులు



**పొదిలి, పెన్ పవర్ సెప్టెంబర్ 4**
పొదిలి నగర పంచాయతీ కమిషనర్ గా బుధవారం నాడు ఉద్యోగ బాధ్యతలు చేపట్టిన శ్రీనివాసులును ఆల్ ఇండియా కాపు ఫెడరేషన్ మార్కాపురం నియోజకవర్గ చైర్మన్ మలిశెట్టి ఏడుకొండలు మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు ఈ సందర్భంగా కమిషనర్ శ్రీనివాసులు శాలువా, పూలదండతో సత్కరించి తమ శుభాకాంక్షలు తెలియజేశారు కమిషనర్ శ్రీనివాసులను కలసిన వారిలో ఏడుకొండల తో పాటు మండల తెలుగుదేశం కాపు విభాగపు నాయకులు ముని శ్రీనివాసులు కూడా ఉన్నారు.

# ఉపాధ్యాయుల దినోత్సవం సందర్భంగా అన్నదానం

**పొన్నూరు పెన్ పవర్ సెప్టెంబర్ 04**
ఉపాధ్యాయుల దినోత్సవం సందర్భంగా బుధవారం పొన్నూరు పట్టణంలో వీరాంజనేయ స్వామి ఆలయం దగ్గర భిక్షాటన చేస్తున్న వారికి అన్నదానం చెయ్యడం జరిగింది .మన పొన్నూరు బ్లడ్ వెల్ఫేర్ అసోసియేషన్ సంస్థ అధ్యక్షులు తిరుమలశెట్టి ఉమాశంకర్ మాట్లాడుతూ టీచర్స్ డే సందర్భంగా ఈ అన్నదానానికి సహకరించిన పి సుధీర్ బాబుకి ప్రత్యేక హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సంస్థ సభ్యులు చిలకపాటి సింహాద్రి తదితరులు పాల్గొన్నారు.



# మున్సిపల్ కమిషనర్‌గా బాధ్యతలు స్వీకరించిన అనూష

### మర్యాదపూర్వకంగా కలిసిన టిడిపి నాయకులు



**కందుకూరు పెన్ పవర్, సెప్టెంబర్ 4**

కందుకూరు మున్సిపల్ కమిషనర్ గా కొర్రపాటి అనూష బుధవారం బాధ్యతలు స్వీకరించారు. కొర్రపాటి అనూష ని తెలుగుదేశం పార్టీ నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పట్టణ టిడిపి అధ్యక్షులు దామా మల్లేశ్వరరావు ఆధ్వర్యంలో పట్టణ ప్రధాన కార్యదర్శి ముచ్చు శ్రీను, ఉపాధ్యక్షుడు వడ్డేళ్ల రవిచంద్ర, రాష్ట్ర బీసీ సెల్ కార్యనిర్వాహక కార్యదర్శి చిలకపాటి మధు, రాష్ట్ర తెలుగు యువత ప్రధాన కార్యదర్శి బెజవాడ ప్రసాద్, రాష్ట్ర మైనారిటీ సెల్ అధికార ప్రతినిధి షేక్ రఫీ, పట్టణ మైనారిటీ సెల్ అధ్యక్షుడు షేక్ సలాం, పట్టణ తెలుగు యువత అధ్యక్షుడు సవిడిబోయిన వెంకటకృష్ణ, మాజీ కౌన్సిలర్లు మహర్షి శ్రీను, తలమంచి బ్రహ్మయ్య, పార్టీ నాయకులు షేక్ రూబీ, షేక్ ఫిరోజ్, ముప్పవరపు వేణు, గుమ్మా శివ, కంద్రా నరసయ్య తదితరులు కమిషనర్ ను కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు.

# జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డుకు ఎంపికైన పవని రమేష్

**కందుకూరు పెన్ పవర్, సెప్టెంబర్ 4**



మండలంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల పలుకూరులో పనిచేస్తున్న పవని రమేష్ జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డుకు ఎంపికయ్యారు.. ఈ మేరకు జిల్లా విద్యాశాఖ కార్యాలయం నుండి ఉత్తర్వులు విడుదలయ్యాయి.. సెప్టెంబర్ ఐదు నాడు గురుపూజోత్సవం సందర్భంగా నెల్లూరు జిల్లా కలెక్టర్ కార్యాలయంలో వీరిని సన్మానించనున్నారు.. ఈ సందర్భంగా రమేష్ ను పాఠశాల ఉపాధ్యాయులు, మండల విద్యాశాఖ అధికారులు, కార్యాలయ సిబ్బంది,వివిధ ఉపాధ్యాయ సంఘ నాయకులు, గ్రామస్తులు అభినందనలు తెలియజేశారు..

# కమాండ్ కంట్రోల్ రూమ్ ఏర్పాటు



**గిద్దలూరు పెన్ పవర్ సెప్టెంబరు 4**

గిద్దలూరు నియోజకవర్గ శాసనసభ్యులు ముత్తుముల అశోక్ రెడ్డి ఆదేశముల మేరకు గిద్దలూరు నగర పంచాయతీ లో బుధవారం సాయంత్ర కమాండ్ కంట్రోల్ రూమ్ ప్రారంభించారు కమాండ్ కంట్రోల్ రూమ్ నందు పట్టణంలోని శానిటేషన్ సమస్య, నీటి సరఫరా సమస్య వీధి విద్యుత్ దీపముల సమస్యలపై కార్యాలయ పనివేళలలో ఫోన్ నెంబర్ : 9154387208 నకు ఫోన్ చెయ్యండి వెంటనే సదరు సమస్యను పరిష్కరించి మరలా తిరిగి మీకు సమస్య పరిష్కార స్వభావము తెలియజేయబడునని ఈ అవకాశమును పట్టణ ప్రజలు సద్వినియోగం చేసుకొనవలసినదిగా కమీషనర్ వెంకట దాస్ తెలియజేశారు.

# రక్తదానం మరొకరికి ప్రాణదానం

### పాఠశాల కరస్పాండెంట్ మళ్ళా వాసవీచంద్రిక

**చీరాల, సెప్టెంబర్ 04, పెన్ పవర్**

రక్తదానం మరొకరికి ప్రాణదానమని, పాఠశాల కర స్పాండెంట్ మళ్ళా వాసవీ చం ద్రిక అన్నారు. విద్యార్థి దశ నుండే పిల్లలు రక్తదానం పై,అవగాహ న కల్గి ఉండాలనే ఉద్దేశంతో, చీరాల మండలం ఈపూరు పాలెం శ్రీ విద్యా భారతి స్మార్ట్ స్కూల్ యాజమాన్యం, రక్త దాన శిబిరాన్ని పాఠశాల ఆవ రణలో ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమాన్ని ఎఓ ప్రసాద్ ప్రారంభించారు.ఈ శిబిరంలో స్కూల్ ఉపాధ్యాయులు, సిబ్బంది తోపాటు, విద్యార్థుల తల్లిదండ్రులు, అధిక సంఖ్యలో పాల్గొని రక్తదానం చేశారు. ఈ సందర్భంగా రక్తదానం వలన కలిగే లాభాలు, రక్తదానం వల్ల మరొకరికి ప్రాణదానం చేయ వ చ్చనే అనే అంశంపై,విద్యార్థుల కు ప్రిన్సిపాల్ రామ్మోహన్ రా వు తెలియచేశారు.మగవారికి ఏమి తీసిపోమంటూ, మహిళ లు సైతం ఈ శిబిరంలో రక్తదా నం చేశారు. పాఠశాల కరస్పాం డెంట్ మళ్ళా వాసవీచంద్రిక, ప్రశంసా పత్రాలు, సుట్స్ కేర్ సంస్థ వారి 3 లక్షల రూపాయ లు విలువచేసే ప్రమాదభీమా కార్డును అందించారు.



# వరద బాధితుల సహాయ కార్యక్రమాల్లో ముమ్మరంగా పాల్గొంటున్న కోటపాటి



**కందుకూరు పెన్ పవర్, సెప్టెంబర్ 4:**

ఇటీవల కురిసిన వర్షాలకు విజయవాడ పరిసర ప్రాంతాల్లో వరద తాకిడికి గురై ప్రజలకు తాగునీరు, ఆహారం అందక ఇబ్బంది పడుతున్న సమయంలో తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు నీట మునిగిన వరద ప్రభావిత ప్రాంతాల్లో చీరాల ఎమ్మెల్యే ఎంఎం కొండయ్య యాదవ్ తో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి కోటపాటి జనార్దన్ రావు కలిసి బుధవారం పరిశీలించారు. సహాయక చర్యల్లో భాగంగా మైలవరం నియోజకవర్గంలోని గొల్లపూడి ,జక్కంపూడి పంచాయతీ పరిధిలోని వైయస్సార్ కాలనీలో ప్రజల అవసరాలు తీర్చేందుకు ప్రాంత కోఆర్డినేటర్ గా రెండు రోజులుగా అక్కడే ఉండి తీవ్రంగా కోటపాటి పని చేస్తున్నారు. చీరాల ఎమ్మెల్యే ఎంఎం కొండయ్య యాదవ్ తో కలిసి కోటపాటి బాధితులకు ఆహార సరఫరా పై స్థానిక నాయకులతో చర్చించి, సమస్యల పరిష్కారానికి కృషి చేస్తూ ప్రజలకు అన్ని రకాల సౌకర్యాలు అందిస్తున్నారు. బోటు వేసుకొని ఎక్కడ అవసరాలు ఉన్న వెంటనే వారికి కావలసిన సౌకర్యాలు కల్పిస్తున్నారు. ఒక పక్క పోలీసులతో మాట్లాడుతూ సమస్యలను వారి దృష్టికి తీసుకెళ్తూ, మరోవైపు ఆహారం, తాగునీరు అందిస్తూ మరోవైపు కావలసిన సౌకర్యాలను వస్తువులను వారికి







సకాలంలో కోటపాటి జనార్దన్ రావు అందజేస్తున్నారు.



# గృహాలను త్వరితగతిన నిర్మించుకోవాలి







**కందుకూరు పెన్ పవర్, సెప్టెంబర్ 4**

గృహ లబ్ధిదారులు త్వరితగతిన గృహాలను నిర్మించుకోవాలని కందుకూరు గృహ నిర్మాణ శాఖ ఇంచార్జ్ డి ఈ సిహెచ్ శ్రీనివాసరావు లబ్ధిదారులకు సూచించారు. బుధవారం కొండముడుసు పాలెం గ్రామంలో గృహ నిర్మాణాలపై లబ్ధిదారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గృహ నిర్మాణా లు ప్రారంభించిన లబ్ధిదారులు 2025 మార్చి లోపు గృహాలను పూర్తి చేయాలని తెలిపారు. కందుకూరు ఎంపీడీవో వెలమూరి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ వివిధ స్టేజీలలో నిలిచి ఉన్న గృహాలను పూర్తిచేస్తే ప్రభుత్వం అందిస్తున్న రూ 1,80,000 నగదును లబ్ధిదారుల అకౌంట్లో జమ చేస్తారని వెల్లడించారు. నిర్మాణంలో ఉన్న గృహాలు మార్చి లోపు పూర్తి చేసుకోకపోతే ప్రభుత్వం అందిస్తున్న నగదు నిలిచిపోయే అవకాశం ఉంటుందన్నారు. లబ్ధిదారులు ప్రభుత్వం అందిస్తున్న లబ్ధిని పొందాలంటే నిర్మాణాలు పూర్తి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో గృహ నిర్మాణ శాఖ అధికారులు, వర్క్ ఇన్స్పెక్టర్ ఫయాజ్ ,ఇంజనీరింగ్ అసిస్టెంట్ ఇమ్రాన్ , గృహ నిర్మాణ లబ్ధిదారులు పాల్గొన్నారు.

# అధికారుల్లారా సమయపాలన పాటించండి

### ఉదయం 11 దాటుతున్న కార్యాలయంలో అందుబాటులో లేని ఏపిఎం సిబ్బంది



**కొనకనమిట్ల పెన్ పవర్ సెప్టెంబర్ 4**

కొనకనమిట్ల మండలంలోని ప్రజలకు వెలుగు కార్యాలయంలో సేవలు మధ్యాహ్నం తరువాతే అందుతాయి.ఎందుకంటే వెలుగు కార్యాలయంలో సిబ్బందికి సమయపాలన కరువయ్యింది.తమ అవసరాల కోసం రోజువారీ చేసుకొనే పనులు మానుకొని సేవలు వినియోగించుకుందామని వెలుగు కార్యాలయానికి వస్తే తాళాలు తీస్తారు కానీ సిబ్బంది మాత్రం అందుబాటులో లేకుండా ఖాళీ కుర్చీలు దర్శనం ఇచ్చాయి.వివరాల్లోకి వెళ్తే స్థానిక మండల కేంద్రమైన వెలుగు కార్యాలయం సిబ్బంది సమయపాలన పాటించడలేదని చుట్టూ పక్కల గ్రామాల ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.నిత్యం వెలుగు కార్యాలయానికి 9:30 గంటలకు రావల్సిన అధికారులు బుధవారం 11 దాటుతున్న ఏపిఎం,కార్యాలయం సిబ్బంది ఎవ్వరూ కార్యాలయానికి రాకపోవడంతో అవసరాల నిమిత్తం వచ్చిన పొదుపు మహిళలు కార్యాలయం ఎదుట పడికాపులు కాస్తున్నారు. మహిళలకు అందుబాటులో ఉండాల్సిన అధికారులు నిర్లక్ష్యం వహిస్తూ.. విధినిర్వహణలో నిర్లక్ష్యం ప్రదర్శిస్తున్నారు.ముఖ్యంగా ఉన్నతాధికారుల పర్యవేక్షణ లోపంతో వెలుగు కార్యాలయం సిబ్బంది ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారన్న విమర్శలు వినపడుతున్నాయి.ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి సమయపాలన పాటించేలా,పొదుపు మహిళలకు అందుబాటులో ఉండేలా తగు చర్యలు తీసుకోవాలని మహిళలు కోరుతున్నారు.

# వేరుశెనగ ప్రత్యామ్నాయ పంటగా 80శాతం రాయితీపై ఉలవ విత్తనాలు పంపిణీ





**పలమనేరు సెప్టెంబరు 04,(పెన్ పవర్):**

వేరుశెనగకు ప్రత్యామ్నాయ పంటగా 80శాతం రాయితీపై ఉలవ విత్తనాలు పంపిణీ కార్యక్రమం బుధవారం గంగవరం మండలంలోని అన్ని రైతు సేవా కేంద్రాలవద్ద ప్రారంభించామని వ్యవసాయ శాఖ అధికారిణి హేమలత అన్నారు.ఇందులో ఉలవలు విత్తుకోవాలనుకొనే రైతులు సమీపంలోని రైతుసేవా కేంద్రం ఇంచార్జిలను కలిసి ఆధార్ కార్డు,పాస్ బుక్ జిరాక్స్ లను సబ్మిట్ చేసి బయోమెట్రిక్ పద్ధతిలో విత్తనాలను తీసుకోవలసిందిగా తెలిపారు. గంగవరం మండలం పరిధిలోని 18రైతు సేవా కేంద్రాల ద్వారా రాయితీ పైన ఉలవలు విత్తనాలు పంపిణీకి సిద్ధంగా ఉన్నాయన్నారు. ఉలవలు విత్తనాలు ఒక కేజీపూర్తిధర రూ.87కాగా రాయితీరూ.69.60పోగారైతు వాటా రూ.17.40మాత్రమే నన్నారు.ఈ పంపిణీలో ముఖ్య అతిధులుగా టీడీపీమండల అధ్యక్షులు సోమశేఖర్ గౌడ్, కార్యదర్శి ప్రతాప్ కుమార్ రెడ్డి,మరియు గంగవరం పంచాయతీ అధ్యక్షులు ఆనంద్, కార్యదర్శి బాలాజీ సీనియర్ నాయకులు ప్రసాద్ నాయుడు, మాజీ సర్పంచ్ మురళి,యుగంధర్ తదితరులు పాల్గొన్నారు.

# నేత్ర దానంతో అంధుల జీవితాల్లో వెలుగు

### డాక్టర్. సౌమ్య స్రవంతి



**కందుకూరు పెన్ పవర్, సెప్టెంబర్ 4**

39వ జాతీయ నేత్రదాన పక్షోత్సవాల్లో భాగంగా కందుకూరు ప్రభుత్వ ఏరియా హాస్పిటల్ నందు నేత్రదాన పక్షోత్సవాలా సదస్సు ను మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ శకుంతల ఆధ్వర్యంలో నిర్వహించారు.ఈ సమావేశంలో ప్రభుత్వ కంటి డాక్టర్ సౌమ్య స్రవంతి మాట్లాడుతూ మరణించిన వారి నేత్రాలతో అంధులకు చూపు తెప్పించవచ్చని, దీని కోసం స్వచ్ఛంద సేవా సంస్థలు విరివిగా కృషి చేస్తున్నాయన్నారు. ప్రపంచంలో వున్న అందుల్లో భారతదేశంలో నాలుగవ వంతు ఉండడం అనేది ఆందోళన కలిగించే విషయాన్ని, దీన్ని ప్రజలు లో అవగాహన కల్పించి మరణానంతరం నేతదానం చేయడం అందులకు చూపు కల్పించడం మనందరి బాధ్యతగా భావించాలిని తెలియజేశారు. ఈ అవగాహన సదస్సు అనంతరం 30 మంది నేత్రదానానికి అంగీకార పత్రాలు ప్రభుత్వ కంటి డాక్టర్ సౌమ్య స్రవంతి కి అందించడం జరిగింది.ఈ సదస్సులో డాక్టర్ ఇంద్రాణి, డాక్టర్ వెంకటరెడ్డి, డాక్టర్ కళ్యాణ్, ఇతర వైద్య సిబ్బంది, ఆశా వర్కర్లు, తదితరులు పాల్గొన్నారు.

# వరద బాధితులకు రూ. 1లక్ష ఆర్థిక సహాయం



**కందుకూరు పెన్ పవర్, సెప్టెంబర్ 4**

ఆంధ్రప్రదేశ్ లో ఇటీవల కురిసిన భారీ వర్షాలు, వరదలు విజయవాడను ముంచెత్తడంతో జనజీవనం స్తంభించిన సంగతి తెలిసిందే. వరదల్లో చిక్కుకున్న ప్రజలకు సహాయార్థం కందుకూరు నియోజవర్గంలోని ప్రజా ప్రతినిధులు వరద సహాయార్థం రూ. 1 లక్ష డిడిని కందుకూరు సబ్ కలెక్టర్ తిరుమణి శ్రీ పూజ కు బుధవారం అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వరదల్లో చిక్కుకున్న ప్రజలకు సహాయం చేయాలనే ఆలోచనతో ఆర్థిక సహాయం అందించటం అభినందనీయమని తెలిపారు. ఆర్థిక సాయం అందజేసిన వారిలో వలేటివారిపాలెం జడ్పిటిసి ఇంటూరి భారతి ( ఇంటూరి హరిబాబు) , కందుకూరు జడ్పిటిసి తొట్టెంపూడి అనసూర్యమ్మ ( తొట్టెంపూడి శ్రీనివాసరావు), కందుకూరు ఎంపీపీ ఇంటూరి సుశీల ( ఇంటూరి మాధవరావు), విక్కిరాల పేట సర్పంచ్ గంగవరపు సునంద( గంగవరపు వెంకట్రావు), కొండి కందుకూరు సర్పంచ్ కుమ్మర బ్రహ్మయ్య, పాలూరు దొండపాడు మాజీ సర్పంచ్ గోసల వెంకా రెడ్డి, ఉలవపాడు కీర్తి చిరంజీవి, ఏకాంబరం విశ్వనాథం లు పాల్గొన్నారు.

# గిద్దలూరు మునిసిపల్ మేనేజర్‌గా బీవీ. రంగారావు

**గిద్దలూరు పెన్ పవర్ సెప్టెంబర్ 4**



గిద్దలూరు మునిసిపల్ మేనేజర్ గా బీవీ రంగారావు ని నియామకం చేస్తూ మునిసిపల్ అడ్మినిస్ట్రేషన్ నుండి ఉత్తర్వులు వచ్చాయి .ఇతను ప్రస్తుతం మార్కాపురం మున్సిపాలిటీ లో గ్రేడ్ -2 రెవెన్యూ ఆఫీసర్ గా విధులు నిర్వహిస్తూ బదిలీ పై గిద్దలూరు నగరపంచాయతీ మేనేజర్ గా బుధవారం విధులలో చేరినారు.

# వరద బాధితులను ప్రభుత్వం అన్ని విధాలుగా ఆదుకుంటుందని జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి





**పెన పవర్ స్టాఫ్ రిపోర్టర్ బాపట్ల సెప్టెంబర్ 4:**
వరద ఉధృతికి దెబ్బతిన్న కొల్లూరు మండలంలోని పెసర్లంక గ్రామంలో కలెక్టర్ బుధవారం పర్యటించారు. అరవింద వారధి వద్దకు చేరుకున్నారు. కృష్ణా నది వరద ప్రవాహాన్ని జిల్లా కలెక్టర్ వెంకట మురళి, జిల్లా ప్రత్యేక అధికారి శేషగిరిబాబు కలిసి పరిశీలించారు. వారధి వద్ద మూడు రోజుల క్రితం నది కట్టకు పడిన గండిని పరిశీలించారు. పెసర్లంక గ్రామం ప్రధాన రహదారి దెబ్బ తినడంతో మరమ్మత్తు పనులను పరిశీలించారు. యుద్ధ ప్రాతిపదికన మరమ్మతు పనులు చేపట్టాలన్నారు. ప్రజల రాకపోకలకు అంతరాయం లేకుండా చూడాలన్నారు. లంక గ్రామంలోని ఇళ్లలోకి వెళ్లి వరద తాకిడికి దెబ్బతిన్న వస్తువులను పరిశీలించారు. కొన్ని గృహాలు ధ్వంసం కాగా, మరికొన్ని గృహాలు దెబ్బతినడంతో గ్రామ ప్రజలతో మాట్లాడారు. భోజనం, ఆహార పదార్థాల పంపిణీ సక్రమంగా అందుతుందా లేదా అంటూ కలెక్టర్ ఆరా తీశారు. వైద్య శిబిరాలలో సిద్ధంగా ఉంచిన ఔషధాలను పరిశీలించారు. లంక గ్రామాలలోని ప్రజలకు తక్షణమే సహాయక చర్యలు అందించాలని జిల్లా కలెక్టర్ చెప్పారు. ప్రభుత్వం పంపిణీ చేస్తున్న ఆహార పదార్థాలు ప్రతి ఒకరికి అందేలా చూడాలన్నారు. ఆయా శాఖల వారీగా కేటాయించిన విధులను అధికారులు నిబద్ధతతో పని చేయాలన్నారు. ప్రజలకు వ్యాధులు సోకకుండా వైద్య శిబిరాలు సమర్థంగా నిర్వహించాలన్నారు. లంక గ్రామాలలో వైద్య సిబ్బంది సర్వే నిర్వహించి వైద్య సేవలు అందించాలని జిల్లా ప్రత్యేక అధికారి శేషగిరి బాబు చెప్పారు. పెసర్లంక గ్రామంలో వైద్య శిబిరాన్ని ఆయన పరిశీలించారు. ఇంటింటికి వెళ్లి జ్వరాలపై సర్వే చేయాలన్నారు. అనారోగ్యంతో ఎవరు బాధపడరాదన్నారు. చెత్త తొలగింపు ప్రక్రియను పరిశీలించి, అధికారులకు ఆయన పలు సూచనలు చేశారు. ఆయన వెంట వేమూరు శాసనసభ్యులు, నక్కా ఆనందబాబు, తదితరులు ఉన్నారు.

## వరద బాధితులకు బూరి విరాళం అందించిన కందుకూరు హోటల్ యజమానులు



**కందుకూరు పెన్ పవర్, సెప్టెంబర్ 4**
ఆంధ్రప్రదేశ్ లో భారీ వర్షాల కారణంగా బుడమేరు, కృష్ణా నది వరదల కారణంగా విజయవాడ పట్టణం విలవిలలాడుతుంది. తెలుగుజాతి మొత్తం ఏకమై మానవతా దృక్పథం తోటి బాధితులను ఆదుకొనుటకు ముందుకు వచ్చారు. అందులో భాగంగా మేము సైతం అంటూ కందుకూరు పట్టణ హోటల్ యజమానులు వరద బాధితులకు బూరి విరాళం అందించారు. సూర్య బార్ అండ్ రెస్టారెంట్ యజమాని పిడికిటి వెంకటేశ్వర్లు 10 వేల రూపాయలు, ఆదిత్య గ్రాండ్ హోటల్ యజమాని మద్రిపూడి శ్రీనివాసులు 10వేలు, శ్రీకృష్ణ గెస్ట్ రూమ్స్ యజమాని బక్క మంతుల శ్రీనివాసరావు 10వేలు, న్యూ ఉడ్ ల్యాండ్ హోటల్ యజమాని కలికివాయి కృష్ణ 8వేలు, సరయు హోటల్ యజమాని ఘట్టమైన శ్రీనివాస చౌదరి 7వేలు, స్వర్ణ ప్యాలెస్ లాడ్జి యజమాని డబ్బు కొట్టు మల్లికార్జున 5వేలు చొప్పున బాధితులకు ఆర్థిక సహాయం సౌహార్థ హృదయముతో ప్రకటించారు. వీరి సేవ గుణాన్ని పట్టణంలోని పలువురు ప్రశంసించారు.

## మద్రిపాలెం బోడే నాయక్ తండాలో పీఎం జన్మన్ కార్యక్రమం




**పెద్ద దోర్నాల పెన్ పవర్ సెప్టెంబర్ 4**
మండలంలోని బోడే నాయక్ తండ గ్రామ పంచాయతీ పరిధిలోని మద్రిపాలెం చెంచుగూడెం నందు ఐటీడీఏ ఎన్ఆర్ఇజిఎస్ సాంకేతిక సహాయకులు షేక్ లాల అహ్మద్ ఆధ్వర్యంలో పీఎం జన్మన్ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగినది వారు మాట్లాడుతూ చెంచులకు పీఎం జన్మని కింద రావలసినటువంటి అన్ని పథకాలను సర్వే నిర్వహించి వారికి అందే విధంగా చూస్తామని తెలియజేయడమైనది చెంచులు యొక్క సమస్యలను తెలుసుకొని అవన్నీ కూడా ఉన్నత అధికారుల దృష్టికి తీసుకెళ్లి పీఎం జన్మని కింద సమస్యలను పరిష్కరిస్తామని తెలియజేశారు ఈ కార్యక్రమంలో ఐటీడీఏ వెలుగు కోఆర్డినేటర్ కొండపోగు మోహన్ రావు జూనియర్ సాంకేతిక సహాయకులు ఎం వెంకటేశ్వర్లు మరిపాలెం హెచ్ఎం యు కనకయ్య గారు పాల్గొనడం జరిగినది.

## యువతకు ఉపాధి కల్పించడమే ఎన్డీఏ ప్రభుత్వ లక్ష్యం

### ఎమ్మెల్సీ డాక్టర్ కంచర్ల శ్రీకాంత్




**కుప్పం పెన్ పవర్, సెప్టెంబర్ 4:**
కుప్పం నియోజకవర్గంలోని నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించడమే ఎన్డీఏ ప్రభుత్వ లక్ష్యమని తెలుగుదేశం పార్టీ కుప్పం నియోజకవర్గ సమన్వయ కమిటీ చైర్మన్ ఎమ్మెల్సీ డాక్టర్ కంచర్ల శ్రీకాంత్ అన్నారు . బుధవారం శాంతిపురం మండల పరిధిలోని రాళ్లబుదుగురు ప్రభుత్వ జూనియర్ కళాశాల సమీపంలో ఈ జెడ్ ఐ మార్ట్ కంపెనీ ప్రైవేట్ లిమిటెడ్ బెంగళూరు వారి ఆధ్వర్యంలో స్వయం ఉపాధి పై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎమ్మెల్సీ డాక్టర్ కంచర్ల శ్రీకాంత్ ,కడా ప్రాజెక్ట్ డైరెక్టర్ వికాస్ మర్మత్, టిడిపి కుప్పం నియోజకవర్గ ఇన్చార్జి పీ.ఎస్ మునిరత్నం , మండల పార్టీ అధ్యక్షుడు విశ్వనాథ నాయుడు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ డాక్టర్ కంచర్ల శ్రీకాంత్ మాట్లాడుతూ... గ్రామ పరిధిలోనే ఆదాయం, ఉపాధి కలిగేలాగా ఒక నూతన కార్యక్రమాని తీసుకొచ్చేందుకు కృషిచేసిన కడా పిడి డైరెక్టర్ వికాస్ మర్మత్ ని ఈ సందర్భంగా అభినందించారు. ఆంధ్ర రాష్ట్రాన్ని పేదరికం లేని రాష్ట్రంగా చేయడమే రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు లక్ష్యమన్నారు. పేదరిక నిర్మూలన కోసం సీఎం చంద్రబాబు పి-ఫోర్ కార్యక్రమాన్ని తీసుకొచ్చినట్లు వివరించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి ఆదేశానుసారం పి-ఫోర్ కార్యక్రమాన్ని పైలెట్ ప్రాజెక్టుగా కుప్పం నియోజకవర్గంలో ప్రారంభిస్తున్నట్లు తెలిపారు. గడిచిన మూడు రోజులుగా వరద బాధితులకు నేనున్నా అంటూ భరోసా ఇస్తూ... రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పనిచేస్తున్నారని ఇలాంటి ముఖ్యమంత్రి భారత దేశంలోనే మరెవరు లేరని కొనియాడారు. చంద్రబాబు లాంటి ముఖ్యమంత్రి నాయకత్వంలో పనిచేయడానికి తాము గర్వపడుతున్నామన్నారు. దేశం గర్వించదగ్గ ముఖ్యమంత్రి కుప్పం ఎమ్మెల్యే కావడం మన అదృష్టమని, కుప్పం రూరల్ డెవలప్మెంట్ అథారిటీ ని తీసుకువచ్చి సంవత్సరానికి రూ. 200 కోట్లు కుప్పం నియోజకవర్గ అభివృద్ధికి నిధులు కేటాయించడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. కార్యక్రమంలో ఆర్డీవో శ్రీనివాసరాజు, టిడిపి నేతలు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

## సబ్ కలెక్టర్ గా బాధ్యతలు స్వీకరించిన తిరుమణి శ్రీ పూజ

**కందుకూరు పెన్ పవర్, సెప్టెంబర్ 4**




కందుకూరు సబ్ కలెక్టర్ గా తిరుమణి శ్రీ పూజ బుధవారం బాధ్యతలు స్వీకరించారు. ఆమె 2022 బ్యాచ్ ఐఏఎస్ అధికారి. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రజల సమస్యలను పరిష్కరిస్తానని అందరికీ అందుబాటులో ఉంటానని తెలిపారు.

## మున్సిపల్ కమిషనర్గా బాధ్యతలు స్వీకరించిన అనూష

**కందుకూరు పెన్ పవర్, సెప్టెంబర్ 4**



కందుకూరు మున్సిపల్ కమిషనర్ గా కొర్రపాటి అనూష బుధవారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా అనూష మాట్లాడుతూ గతంలో కందుకూరులో తన పని చేశానని అన్నారు కందుకూరు మున్సిపాలిటీ అభివృద్ధికి శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని తెలిపారు. నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉండి వారి సమస్యలను పరిష్కరిస్తానని తెలిపారు.

## ఆరోగ్యానికి వ్యాయామం ఎంతో అవసరం

### హెచ్ ఎం పూర్ణ చంద్రరావు



**చీరాల, సెప్టెంబర్ 04, పెన్ పవర్**
మనిషి ఆరోగ్యవంత మైన జీవితం గడపటానికి, వ్యాయామం ఎంతోఅవసరమ ని, జాంద్ర పేట బి.వి అండ్ బి. ఎన్. హైస్కూల్ ప్రధానోపాధ్యా యులు పూర్ణచంద్రరావు అన్నా రు. జిమ్ ను ఆయన ప్రారం భించారు.బుధవారం దేవాంగ పురి లో గల బి.వి అండ్ బి. ఎన్. హైస్కూల్ పూర్వ విద్యార్థి బుద్ధి శంకర్ బాబు అందించిన రు.25వేలు ఆర్థిక సహాయం తో, వ్యాయామ పరికరాలతో జిమ్ ఏర్పాటు చేశారు. వాకర్స్ అసోసియేషన్ ప్రతినిధి పన్నెం కోటయ్య బాబుమాట్లాడుతూ, పరుగులుతీస్తున్న ప్రపంచంలో, మనిషికి వ్యాయామం తప్పని సరి అన్నారు. ఆర్మీ, నేవీ,ఎయి ర్ఫోర్స్, పోలీస్ తదితర ఉద్యో గాలకోసం,ప్రయత్నం చేసే వారి దేహదారుడ్య పరీక్షలకు, ఉప యోగపడుతుందని అన్నారు. కార్యక్రమంలో పి.ఈ.టి. కె.శ్రీని వాసులు, విశ్రాంత ఉపాధ్యా యులు పన్నెం వెంకటేశ్వర్లు, ఎక్స్ సర్వీస్ మెన్ షేక్ జిలాని అధిక సంఖ్యలో వాకర్స్ పాల్గొ న్నారు.

## మధ్యాహ్నం 3:30 గంటలకే సచివాలయం




**కొనకనమిట్ల పెన్ పవర్ సెప్టెంబర్ 4**
మండల పరిధిలోని గార్లదిన్నె సచివాలయాన్ని బుధవారం మధ్యాహ్నం 3:30 గంటలకే మూసి వేశారు.ఉదయం 9: 30 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు ప్రజలకు అందుబాటులో ఉండాల్సిన సిబ్బంది మధ్యాహ్నం వరకే విధులు నిర్వహిస్తూ...మధ్యాహ్నం నుండి వెళ్ళిపోతున్నట్లు గ్రామస్థులు తెలియచేశారు.ప్రజలకు అందుబాటులో ఉండి సేవలందించాల్సిన సచివాలయం సిబ్బంది పనివేళల్లో మూసి వేస్తే ఎలా అని ప్రజలు ప్రశ్నిస్తున్నారు.పలు అవసరాల నిమిత్తం సచివాలయానికి వచ్చిన ప్రజలు సచివాలయం మూసి వేసి ఉండడంతో నిరాశతో వెనుదిరిగారు.అలాగే ఈ సచివాలయంలోని సిబ్బంది సమయానికి హాజరు కారని,సమయపాలన పాటించరని,సరిగా విధులు కూడా నిర్వహించారని ప్రజలు ఆరోపిస్తున్నారు. ఈ విషయం పై ఎంపిడిఓ వివరణ కోరగా విషయం తన దృష్టికి వచ్చిందని తెలిసిన వెంటనే పంచాయతీ కార్యదర్శి కి షోకాజ్ నోటీసు జారీ చేసినట్లు,సోషల్ వెల్ఫేర్ కి కూడా మెమో జారీ చేస్తానని తెలియచేశారు.అలాగే మండలంలోని అన్ని సచివాలయాలకు పని వేళల్లో ప్రతి ఒక్కరూ ప్రజలకు అందుబాటులో ఉండాలని,సమయపాలన పాటించాలని హెచ్చరించినట్లు ఎంపిడిఓ శ్రీనివాసమూర్తి తెలియచేశారు.

## ప్రధానోపాధ్యాయులు, యాజమాన్య కమిటీల చైర్మన్, వెల్ఫేర్ అసిస్టెంట్ల,తో సమన్వయ సమావేశము నిర్వహించిన విద్య శాఖ అధికారులు

**కావలి, పెన్ పవర్ న్యూస్ సెప్టెంబర్ 4**
కావలి మండలం పరిషత్ కార్యాలయంలో ఈరోజు కావలి పట్టణం మరియు రూరల్ మండల పరిధిలోని ప్రధానోపాధ్యాయులు, మరియు వార్డు, గ్రామ, సచివాలయ వెల్ఫేర్ అసిస్టెంట్లకు, పాఠశాల యాజమాన్య కమిటీల చైర్మన్ తో మండల విద్యాశాఖ అధికారి బండి గోవిందయ్య, సిహెచ్ వెంకటసుబ్బయ్య, ఆధ్వర్యంలో సమన్వయ సమావేశము నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మండల అభివృద్ధి అధికారి ఎస్ శ్రీధర్ బాబు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కావలి పట్టణం,మరియు మండల పరిధిలోని ప్రాథమిక మరియు ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలకు చెందిన ప్రధానోపాధ్యాయులకు, గ్రామ వార్డు సచివాలయ వెల్ఫేర్ అసిస్టెంట్లకు, పాఠశాల విద్యా కమిటీ చైర్మన్ మరియు వైస్ చైర్మన్ల పాఠశాల అభివృద్ధి కొరకు చేయవలసిన అంశాలు, %ఖఈఖ%, మనబడి- మన భవిష్యత్, ఆర్ ఓ ప్లాంట్స్ సంబంధించి, శానిటరీకి సంబంధించి కూడా వారు చేయాల్సిన బాధ్యతలు విధులు పై ముఖ్య విషయాలు ఈ సందర్భంగా అందరికీ తెలియపరచడం జరిగింది.



## అన్యాక్రాంతమైన దేవస్థానం భూమి స్వాధీనం



**పెన్ పవర్ పామూరు సెప్టెంబర్ 4**
శ్రీ మదన వేణుగోపాల స్వామి దేవాదాయ భూములను ఆక్రమణకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవు డిప్యూటీ కమిషనర్ మహేశ్వర్ రెడ్డి అన్నారు. పట్టణములోని శ్రీ మదన వేణుగోపాల స్వామి దేవాలయాలకు సంబంధించిన సర్వేనెంబర్ 176/2 లో గల 13 .85 ఎకరాల్లో సుమారు కోటి రూపాయలు విలువచేసే దేవస్థానం భూమిలో ప్రైవేట్ వెంచర్లకు వెళ్లేందుకు ఆక్రమణదారులు దేవస్థానం భూమిని ఆక్రమించి దారి వేసుకున్నారు. అక్రమంగా వేసిన గ్రావెల్ రహదారిని డిప్యూటీ కమిషనర్ మహేశ్వర్ రెడ్డి ఆదేశాలు మేరకు అన్యాక్రాంతమైన భూమిని దేవాలయ శాఖ అధికారులు స్వాధీనం చేసుకున్నారు.


## నూతన విద్యుత్ స్తంభాలు ఏర్పాటు చేయించిన ఆకుపాటి వెంకటేష్

**పెన్ పవర్ పామూరు సెప్టెంబర్ 04**
పట్టణములోని అంకాలమ్మ వీధి నందు బుధవారం విద్యుత్ స్తంభాల కొరత ఉండటంతో అంకాలమ్మ వీధి ప్రజలు దృష్టికి తీసుకువెళ్లగా ఎం పీటీసీ ఆకుపాటి వెంకటేష్ కనిగిరి ఎమ్మెల్యే డా.ముక్కు ఉగ్రనరసింహా రెడ్డి దృష్టికి తీసుకెళ్లారు. స్పందించిన ఎమ్మెల్యే బుధవారం అంకాలమ్మ వీధిలో విద్యుత్శాఖ ఏఈ జిలానీ ఆధ్వర్యంలో నూతన విద్యుత్ స్తంభాలను ఏర్పాటు చేసి సమస్యను పరిష్కరించారు. ఈ సందర్భంగా స్థానికులు ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయబ్ రసూల్, ఏఈ జిలాని, లైన్మెన్ కలేశా, చిట్టిబాబు, కాలనీ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



## ఉత్తమ ప్రధానోపాధ్యాయునిగా భవనం బద్రి రెడ్డికి జిల్లా స్థాయి అవార్డు

**వేటపాలెం, సెప్టెంబర్ 04,పెన్ పవర్**



చీరాల నియోజకవర్గ పరిధిలోని, వేటపాలెం మండ లం,అక్కాయిపాలెం జిల్లా పరి షత్ ఉన్నత పాఠశాల ప్రధానో పాధ్యాయులు భవనం బద్రి రెడ్డి, బాపట్ల జిల్లా స్థాయి ఉత్త మ ప్రధానోపాధ్యాయులుగా ఎంపిక అయ్యారు. వీరు ఏ పాఠశాలలో పనిచేసినా,విద్యా ర్థులకు మంచి విద్యను అందిం చడంతో పాటు, పాఠశాల అభి వృద్ధికి పాటుపడడమే వీరి ఏకై క లక్ష్యం. వీరు గతంలో ఆదినా రాయణపురం పాఠశాలలో హె చ్.ఎం.గా పనిచేసిన కాలంలో, యన్.ఆర్.ఐ.(అమెరికా)మిత్రు ల సహకారంతో, నేటి తరానికి అవసరమైన డిజిటల్ తరగతి గదులు,ఆరు లాప్ టాప్ లతో కంప్యూటర్ లాబ్ ఏర్పాటు, పిల్లలకు కనీస అవసరాలైన వ్రాత పుస్తకాలు, ఏకరూప దు స్తులు, స్పోర్ట్స్ డ్రస్ లు, ఆట వస్తువులు, బ్యాగ్ లు, యం. డి.యం. ప్లేట్లు సమకూర్చుడం, ఆరోగ్య పరీక్షలు, రక్త వర్గీకరణ పరీక్షలు, వాక్సినేషన్లు, ధను ర్వాత, కరోనా, స్వైన్ ఫ్లూ ఉచి త మందుల పంపిణి, పాఠశా లకు అవసరమైన ఫర్నిచర్, ఐ టిసి రక్షణ వారి సహకారంతో, వసతి సౌకర్యాలు, యూరిన ల్స్, టాయిలెట్స్, తరగతి గదు ల మరమ్మత్తులు, ఆట స్థలం చుట్టూ, కంచె వేయించడం వం టి ఎన్నో కార్యక్రమాలు చేపట్టా రు. ప్రస్తుతం పని చేస్తున్న అక్కాయి పాలెం జి.ప.ఉన్నత పాఠశాల నందు, యన్.ఆర్. ఐ."పుస్త మిత్ర"ల సహకారం తో లైబ్రరీ పుస్తకాలు, బోధనో పకరణాలు, సరస్వతి విగ్రహం ఏర్పాటు, పట్టభద్రుల సంఘం వారిచే కళావేదిక నిర్మాణం, ఫినిష్ సొసైటి, తన తల్లిదం డ్రుల జ్ఞాపకార్థం హ్యాండ్ వాష్ స్టేషన్, బీరువా, ఉపాధ్యాయు ల సహకారంతో కుర్చీలు, కం ప్యూటర్, ప్రింటర్, బీరువా ఏర్పాటు వంటివి కల్పించారు. వీరి చేతుల మీదుగా యిప్ప టి కి 13 బ్యాచ్ ల యస్.యస్.సి. విద్యార్థులను పంపగా, తను అమెరికాలో ఉన్న సమయం లో, వ్రాసిన ఒక్క 2022 వారు తప్ప, అందరూ మొదటి ప్రయ త్నంలోనే 90శాతం తో పాస్ అయితే, రెండవ ప్రయత్నంలో మిగిలిన వారు నూటికి నూరు శాతం ఉత్తీర్ణత సాధించడం విశేషం. సమాజ పరంగా జేసీ స్, లయన్స్ క్లబ్, రెడ్డి జన సేవా సంఘం లాంటి,స్వచ్ఛంద సేవా సంఘాల సహకారం తో, మెగా మెడికల్ క్యాంపులు, పం టి, కంటి అవగాహన, పరీక్ష లు, క్యాటరాక్టు సర్జరీలు, షు గర్ టెస్టులు, ఉచిత మందుల పంపిణి, పశువైద్య శిబిరాలు, అవగాహనా సదస్సులు నిర్వ హించారు. వీరికి బాపట్లలో సెప్టెంబర్ 5వ తేది, ఉపాధ్యా య దినోత్సవ సందర్భంగా, బాపట్ల లోని అన్నం సతీష్ ప్రభాకర్ కాపు కల్యాణ మండ పంలో జరిగే వేడుకల యందు, జిల్లా కలెక్టర్, విద్యాశాఖ ఆధ్వ ర్యంలో సత్కరించనున్న సంద ర్భంగా, మండల విద్యా శాఖ అధికారులు జె వి సుబ్బయ్య, ఐ పురుషోత్తం లు, పాఠశాల యస్.యమ్.సి.చైర్మన్ చుక్కా లక్ష్మి తనూజ, ఉపాధ్యాయు లు శ్రీనివాసరావు, జయరావు, శ్రీనివాసరెడ్డి, అనూరాధ, అం జమ్మ,బాలసుబ్రమణ్యం, ఖమ రున్నిసా బేగం తదితరులు, ఆయా రంగాల ప్రముఖులు అభినందనలు తెలిపారు.

# పౌష్టికాహారంతో సంపూర్ణ ఆరోగ్యం

### ఐసిడిఎస్ సూపర్వైజర్ ఏ విజయలక్ష్మి



**కావలి పెన్ పవర్ న్యూస్ సెప్టెంబర్ 4**

ఇంటి పరిసరాల్లో లభించే ఆకుకూరలు కూరగాయలతో కూడిన పౌష్టికాహారమే తల్లి బిడ్డకు సంపూర్ణ ఆరోగ్యం ఉంటుందని ఐసిడిఎస్ సూపర్వైజర్ ఏ విజయలక్ష్మి పేర్కొన్నారు. బుధవారం పోషణ మాసోత్సవాలు సందర్భంగా కావలి రూరల్ మండల పరిధిలోని పూలదరువు అంగన్వాడి కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సూపర్వైజర్ ఏ విజయలక్ష్మి మాట్లాడుతూ తాజా ఆకుకూరలు కూరగాయలు తరచూ తినాలని అంగన్వాడి కేంద్రాల్లో ఇచ్చే పాలు కోడిగుడ్లు వంటి వాటిని రోజు తీసుకోవాలని అప్పుడే పోషణ లోపం ఉండదన్నారు.ఈ కార్యక్రమంలో రాఘవి, జయలక్ష్మి, శ్రీదేవి,సంతోషం, తోపాటు అంగన్వాడి టీచర్లు ఆశాలు పాల్గొన్నారు.

# వరద ప్రాంతాల్లో విద్యుత్ పునరుద్దరణ



**ఒంగోలు పెన్ పవర్ సెప్టెంబర్ 4**

వరద ముంపు గ్రామాల్లో ప్రజలకు అండగా ఉండేందుకు ప్రకాశం జిల్లా సిబ్బంది పాల్గొంటున్నారని సీపీడీసీఎల్ (సెంట్రల్ పవర్ డిస్ట్రిబ్యూషన్ కంపెనీ లిమిటెడ్) ఎస్ఈ కె.వి.జి.సత్యనారాయణ అన్నారు.వరద ప్రభావిత ప్రాంతాలకు జిల్లా నుంచి పంపుతున్న రెండు జనరేటర్ వాహనాలకు బుధవారం విద్యుత్ భవన్ వద్ద ఆయన జెండా ఊపి పంపారు.ఈ సంధ్బంగా సత్యనారాయణ విలేకరులతో మాట్లాడుతూ, జిల్లా నుంచి ఇప్పటికే 120 మంది సిబ్బంది,ఇంజనీర్లు వరద ప్రభావిత ప్రాంతాల్లో విద్యుత్ పునరుద్దరణ పనుల్లో నిమగ్నమయ్యారన్నారు.వంద హాలోజన్ బల్బులను కూడా పంపామని, ప్రస్తుతం 125 కెవి సామర్ధ్యం కలిగిన రెండు జనరేటర్లు పంపుతున్నామని, మరొక 50 మంది సిబ్బందిని పంపడానికి ఏర్పాట్లు చేస్తున్నామని చెప్పారు. వరదల వల్ల విద్యుత్ శాఖకు భారీగా నష్టం జరిగిందన్నారు. 8 సబ్ స్టేషన్లు మునిగిపోయాయని, దాదాపు వెయ్యి ట్రాన్స్ ఫార్మర్లు దెబ్బతిన్నాయన్నారు.ప్రజలకు యుద్దప్రాత్రిపదికన విద్యుత్ సరఫరా చేయడానికి సిబ్బంది, అధికారులు నిరంతరం శ్రమిస్తున్నారని తెలిపారు.

# వరద బాధితులను ప్రభుత్వం ఆదుకుంటుంది









**పెన్ పవర్ స్టాఫ్ రిపోర్టర్ బాపట్ల సెప్టెంబర్ 4:**

వరద బాధితులను రాష్ట్ర ప్రభుత్వం అన్ని విధాలుగా ఆదుకుంటుందని బాపట్ల ఎమ్మెల్యే వేగేసేన నరేంద్ర వర్మ చెప్పారు. విజయవాడలోని 64 డివిజన్ కండ్రిగ లో ఇన్చార్జిగా కొనసాగుతున్న ఆయన స్థానిక ప్రజలకు ఆహార పొట్లాలు పంపిణీ చేశారు. ప్రజల ఆరోగ్య సమస్యలను అడిగి తెలుసుకొని అవసరమైతే వైద్య చికిత్సలకు వెంటనే తరలిస్తామని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం బాధితులకు ఎల్లప్పుడూ అండగా ఉంటుందన్నారు.

# వినాయకుని ఉత్సవాలు ప్రశాంతంగా నిర్వహించండి

**అల్లరి మూకల పట్ల అప్రమత్తంగా ఉంటాం.**
**విగ్రహం ఏర్పాటు చేసేవారు అనుమతులు పొందాలి.**
**సిఐ రామకోటయ్య ఎస్సై నరసింహారావు.**





**పెన్ పవర్, కంభం సెప్టెంబర్ 4:**

వినాయకుని ఉత్సవాలు ప్రశాంతంగా నిర్వహించాలని ఆయా మండపాల వారు విగ్రహాలకు అనుమతులు పొందాలని సిఐ రామకోటయ్య ఎస్సై బి. నరసింహారావు స్పష్టం చేశారు .కంభం పోలీస్ స్టేషన్ ఆవరణలో బుధవారం మత పెద్దలతో శాంతి సంఘ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐ రామకోటయ్య ఎస్ఐ నరసింహారావు మాట్లాడుతూ ఈనెల 7న వినాయక చవితి ఉంటుందని మరుసటి రోజున వినాయకుని గ్రామోత్సవం ఉంటుందని తెలిపారు. గ్రామోత్సవం సందర్భంగా అల్లరి మూకల పట్ల పోలీసుల అప్రమత్తంగా ఉంటామన్నారు. ప్రతి ప్రార్థనా మందిరాల వద్ద వీడియోలు తీయడం జరుగుతుందని అక్కడ ఎలాంటి అనుమతులు లేవని వినాయకుని ఉత్సవాలు ప్రశాంతంగా నిర్వహించుకొని అటు గ్రామానికి మనకు మంచి పేరు తీసుకురావాలని వినాయకుని ఏర్పాటు చేసే వారిని కోరడం జరిగింది. నిమజ్జనం సందర్భంగా ఆయా విగ్రహాల వారు తొందరపాటు నిర్ణయాలు తీసుకొన కుండా ప్రశాంతంగా నిమజ్జనం చేసేందుకు ప్రయత్నం చేయాలన్నారు. అలాగే ఆ విగ్రహాల వద్ద మైకులు రాత్రి 10 గంటల వరకే అనుమతి ఉంటుందేని ఎలాంటి డీజే పాటలకు డ్యాన్సులకు అనుమతి లేదన్నారు .అలా ఉల్లంఘించి చేస్తే ఆ విగ్రహాలు ఏర్పాటు చేసే వారిపై కఠిన చర్యలు ఉంటాయన్నారు. భక్తులు ప్రశాంతంగా వినాయకుని దైవభక్తితో పూజలు చేసుకోవాలన్నారు. ఎవరైనా పొరపాటున అల్లర్లు సృష్టిస్తే వారిపై కేసులు కూడా నమోదు చేసేందుకు వెనుకాడమన్నారు. ప్రతి ఒక్కరూ పోలీసు సలహాలు తీసుకొని పాటించాలన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ ఈవో దేవరశెట్టి బ్రహ్మయ్య ఆర్ ఐ శ్రీనివాసులు మత పెద్దలు విగ్రహ ఏర్పాటు చేసే కమిటీ వారు పాల్గొన్నారు.

# సభ్యత్వ నమోదు ప్రారంభించిన బీజేపీ నాయకులు

**ప్రతి ఒక్కరు బిజెపి సభ్యత్వం పొందాలి**
**సభ్యత్వంలో గిద్దలూరు మొదటి స్థానంలో ఉండాలి**



**గిద్దలూరు పెన్ పవర్ సెప్టెంబరు 4**

జాతీయ అధ్యక్షులు రాష్ట్ర అధ్యక్షులు జిల్లా అధ్యక్షులు పిలుపు మేరకు గిద్దలూరు పట్టణము లో ముఖ్య అతిథిగా జిల్లా ప్రధాన కార్యదర్శి నరాల శ్రీనివాస రెడ్డి పాల్గొని సభ్యత్వ నమోదు కార్యక్రమం ప్రారంభించారు, ఈ కార్యక్రమము లో ప్రధాన కార్యదర్శి మాట్లాడుతూ జాతీయ అధ్యక్షులు సభ్యత్వ నమోదు లో పార్టీ లో వివిధ హోదాలలో ఉన్న నాయకులు కార్యకర్తలు పాల్గొని విజయవంతం చేయాలి అని అంతే కాకుండా జిల్లా లో గిద్దలూరు అసెంబ్లీ సభ్యత్వాలు మొదటి స్థానము లో నిలపడానికి ప్రతి ఒక్కరూ పాటు పడాలని కోరడం జరిగింది. ఈ కార్య క్రమం లో జిల్లా అధికార ప్రతినిధి డాక్టర్ జె వి నారాయణ,జిల్లా ఉపాధ్యక్షులు భవ నాసి వెంకట రామాంజనేయులు,గిద్దలూరు పట్టణ బీజేపీ అధ్యక్షులు అపి సెట్టి ఉదయ్ శంకర్,రాష్ట్ర కిసాన్ మోర్చ కార్య వర్గ సభ్యులు పిడత ల రమేష్ రెడ్డి,రాష్ట్ర బి సీ 56 సంఘాల కన్వీనర్ కె సుబ్బారాయుడు,జిల్లా మైనార్టీ అధ్యక్షులు షేక్ ఖాదర్ వలీ షఫీ,సీనియర్ నాయకులు కమలా పాటి చంద్ర మోహన్,సీనియర్ నాయకులు మారుతి ప్రసాద్,గిద్దలూరు పట్టణ ఉపాధ్యక్షులు కొప్పరపు నాగేశ్వర రావు, రా చర్ల మండల అధ్యక్షులు ఎం రాజ గోపాల్ రెడ్డి,పట్టణ ఉపాధ్యక్షులు ఏం వి రమణ, పట్టణ జనరల్ సెక్రటరీ మునగ నూరి రామకృష్ణ,జిల్లా మేధో కమిటీ మెంబర్ రెడ్డి మల్లారెడ్డి,జిల్లా కార్య వర్గ సభ్యులు బ్రహ్మానంద రెడ్డి,రమేష్, ఓ బి సి జిల్లా కార్య వర్గ సభ్యులు వీర చక్రము పాల్గొనడం జరిగింది.

# మాకొద్దు బాబోయ్ చంద్రబాబు పాలన

### విలేకరుల సమావేశంలో దామరాజు క్రాంతికుమార్



**ఒంగోలు, పెన్ పవర్ సెప్టెంబర్ 4**

రాష్ట్రంలో చంద్రబాబు కూటమి అధికారంలోకి వచ్చి 3 నెలలు అవుతున్నది,కానీ ఎన్నికల హామీలలో చంద్రబాబు నాయుడు ఇచ్చిన హామీలు ఒక్కటీ కూడా అమలు చెయ్యకుండా,ప్రతిపక్షం మీద దాడులు చెయ్యటం,కేసులు పెట్టటం,శ్వేతపత్రాలు విడుదల చెయ్యటంతోనే కాలం గడుపుతున్నారనీ దామరాజు క్రాంతి కుమార్ మండిపడ్డారు. ప్రజలు మాత్రం చంద్రబాబు కూటమినీ నమ్మి ఓట్లు వేసి గెలిపిస్తే మమ్మల్ని కృష్ణనది వరదల్లో కలిపేసాదని,ఈ ఐదేళ్లు తమ పరిస్థితి ఏమిటో అర్థంకాక భయందోళనలకు గురి అవుతున్న ప్రజలు మాకొద్దు బాబోయ్ చంద్రబాబు పాలన అంటూ తమ తీవ్రమైన అగ్రహాన్ని కోపాన్ని బహిరంగంగా వ్యక్తం చేస్తున్నారని,అన్నారు.ఈ ఐదేళ్లు చంద్రబాబు కూటమి పాలన ఎలా భరించలో అర్థంకాక కలవరపాటుకు ప్రజలు గురి అవుతున్నారని ఒంగోలులోని వైసీపీ కార్యాలయంలో వైస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రచార కమిటీ ప్రధాన కార్యదర్శి దామరాజు క్రాంతికుమార్ బుధవారం నిర్వహించిన విలేఖరుల సమావేశంలో అన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం రాష్ట్రంలో వరదలకు ప్రజలు అతలాకుతాలం అవుతున్నారని ,ముందు చూపు లేకపోవడం,అధికారం ఉండికూడా సరిఅయిన సమయానికి సహాయం చెయ్యలేకపోవడంతో ఎంతోమంది చనిపోయారన్నారు.,ఆస్తులు పోగొట్టుకున్నరు,కట్టుబట్టలతో రోడ్డున పడే పరిస్థితి ఏర్పడింది. వేల కోట్ల ఆస్తి నష్టం జరిగింది, జగన్ మోహన్ రెడ్డి కృష్ణ నది ఒడ్డున 500 కోట్లతో మూడున్నర కిలోమీటర్ల గోడ (వాలు ) కట్టించటం వల్ల సగం విజయవాడ నగరం మునిగి పోలేదు లేకపోతే దారుణమైన పరిస్థితి ఉండేదన్నారు. ప్రభుత్వ పాఠశాలలలో చదువుకునే విద్యార్థులు తమ చదువుకు అమ్మ ఒడి ఆర్థిక సహాయం అందక పోవడం, ప్రయివేటు స్కూల్స్ లో 25 శాతం ఫ్రీ ఏద్యుకేషన్ తీసివేయటంతో ఫీజులు కట్టలేక పేద విద్యార్థులు చదువులు మానేసే పరిస్థితి ఏర్పడిందని,నేడు ఆరోగ్యశ్రీ లేకపోవడంతో రోగాల బారిన పడిన వాళ్లు, ప్రయివేటు హాస్పిటల్ కు పోయే స్తొమత లేక మరణమే శరణ్యంగా బతుకుతున్నారన్నారు. చంద్రబాబు కూటమికీ ఓట్లు వేస్తే తమకేదో మేలు చేస్తాడని మోసపు మాటలు నమ్మి ఓట్లు వేసిన ఉద్యోగస్తులకు ప్రస్తుతం జరుగుతున్నది బూతులు తిటించుకోవడం, దాడులు చేయించుకోవడం,తాము అడిగిన కోరికలు ఒక్కటి కూడా కనుచుపుమేరలో కనిపించపోవడంతో ఉద్యోగస్తులు కూడా తీవ్రమైన అసహానానికి గురవుతు కక్కలేక మింగలేక పోతున్నారని క్రాంతి కుమార్ అన్నారు.అధికారంలోకి వచ్చిన వెంటనే వాలెంటరీలకు రూ.10 జీతం పెంచుతానని వాళ్ళను నమ్మించి ఓట్లు వేయించుకుని నేడు వాళ్ళను దిక్కుతోచని పరిస్థితిలో పడివేయడంతో వాళ్లు రోడ్డున పడ్డారు.వాలెంటరీలు లేకపోవడంతో సచివాలయం ఉద్యోగులకు పని భారం ఎక్కువ కావడంతో వాళ్ళల్లో తీవ్రమైన అసహనంతో రగిలిపోతున్నారు.రైతులకు జగన్ ముఖ్యమంత్రిగా ఉన్నపుడు రైతు భరోసా క్రింద ఆర్థిక సహాయం రైతులకు అందేది,సకాలంలో విత్తనాలు ఆర్బీకేల ద్వారా అందేవి నేడు విత్తనాలకోసం రైతులు నానా పాట్లు పడుతున్నారన్నారు.కూటమి అధికారంలోకి వచ్చిన దగ్గర నుండి ప్రభుత్వం నుండి చిరు వ్యాపారులకు ఆర్థిక సహాయం లేదు,గత ప్రభుత్వంలో ఆసరా పథకం ద్వారా చిరు వ్యాపారులు ఆర్థిక సహాయం అందేది చిన్న వ్యాపారాలు చేసుకునే తమ వ్యాపారం చేసుకునే వారు,నేడువారి పరిస్థితి ప్రయివేటు వడ్డీ వ్యాపారుల బారిన పడి వారి దయాదక్షిన్యాలమీద ఆధారపడి దినదిన గండం నూరేళ్లు ఆయుష్షులా తయారయ్యింది. అధికారంలోకి వచ్చాక 20 లక్షల ఉద్యోగాలు వచ్చేట్లు చేస్తానని,మెగా డీఎస్సీ పెడతానని ,నిరుద్యోగులకు రూ.3000 వేలు నిరుద్యోగ భృతి కల్పిస్తానన్న అబద్ద హామీలతో ముఖ్యమంత్రి అయిన చంద్రబాబు అబద్దాలు బాబుగా ఉన్నారని దామరాజు క్రాంతి కుమార్ ఎద్దేవా చేశారు. నేడు ఎంతమందికి ఉద్యోగాలు వచ్చాయో,ఎంతమందికీ నిరుద్యోగ భృతి అందిందో నేడు నిరుద్యోగులు తమ పరిస్థితి అర్థం చేసుకుని కూటమి ఓట్లు వేసి మోసపోయామని బాధపడుతున్నారని అన్నారు. జగన్మోహన్ రెడ్డి పేదలకు 32 లక్షల ఇళ్ళకు సంబందించిన పట్టాలు ఇచ్చారు.వాటి గురించి నేడు పట్టించుకునే నాధుడు లేదవి తెలియని పరిస్థితి ఏర్పడింది.ఇళ్ళు పొందిందిన లబ్ధిదారులు తీవ్రమైన ఆందోళనలో ఉన్నారు.గత ప్రభుత్వం మహిళలకు ఎక్కువ ప్రాధాన్యత ఇచ్చి వారి కుటుంబాలు ఆర్థికంగా ఎదగాలని, సంతోషంగా కుటుంబాలు ఉండాలని అనేక పథకాల ద్వారా వారికీ ఆర్థిక లబ్ది చేకూరెల జగన్ మోహన్ రెడ్డి చేస్తే,నేడు వాటి గురించి ఆలోచించే వారు కరువయ్యారన్నారు. మహిళలకు సున్నా వడ్డీ పథకం కూడా లేని పరిస్థితి ఏర్పడిందని,గత ప్రభుత్వంలో అర్హత ఉన్న వారికీ రేషన్ కార్డులు, పింఛన్లు పార్టీలు, కులాలు,వర్గాలు చూడకుండా ఇవ్వటం జరిగిందన్నారు.నేడు అన్ని పథకాలలో కోతల విధిస్తూ లబ్ధిదారులను తగ్గించి,తీసివేత కార్యక్రమం చేస్తున్న కూటమి ప్రభుత్వానికి ప్రజలు బుద్ధి చెప్పేందుకు సిద్ధంగా ఉన్నారని ఆయన అన్నారు. లబ్ధిదారులకు నోటీసులు,తీసివేత కార్యక్రమంతో ఎవరి పింఛన్ ఉంటుందో,ఎవరి రేషన్ కార్డులు పోతాయో ప్రజలకు అర్థంకాక ఆందోళనతో రగిలి పోతున్నారన్నారు.ఉచితంగా ఇసక ఇస్తానని చెప్పి ఇప్పుడు టన్ను 1400 వందలు రేటు పెట్టి ఇసక లబ్ధిదారులను, భవన నిర్మాణ కార్మికులను చంద్రబాబు నిలువునా మోసం చేశారన్నారు.అమరావతి అని చెప్పిన నాయకులు,నేడు దాని పరిస్థితి చుస్తే వరదావతిగా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు.మూడు రాజధానులను విమర్శించిన వారు నేటి పరిస్థితి చూసి ప్రజలకు పూర్తిగా అర్థమైంది. నాడు ప్రజలు జగన్ పాలనకు, నేడు చంద్రబాబుపాలనను చుసిన రాష్ట్ర ప్రజలు బూరెల బుట్టలోంచి పొయ్యిలో పడ్డామని,రాబోయే ఐదేళ్లు చంద్రబాబు పాలన తలుచుకొని బాబోయ్ చంద్రబాబు అని కలలో కూడా ఉలిక్కి పడుతున్నారని దామరాజు క్రాంతి కుమార్ తెలిపారు.

# ఇన్చార్జ్ గొట్టిపాటి లక్ష్మి కృషి

### విద్యార్థులకు స్పెషల్ బస్



**దర్శి, పెన్ పవర్ సెప్టెంబర్ 3**

టిడిపి ఇన్చార్జ్ డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ కృషితో ముండ్లమూరు మండలం మారేళ్ళ నుండి మక్కెనవారిపాలెం వరకు స్టూడెంట్స్ కు స్పెషల్ బస్ ఏర్పాటు చేశారు. మారేళ్ళ జడ్పీ హైస్కూల్లో చదువు కుంటున్న విద్యార్థులకు సరైన వేళలలో బస్ సౌకర్యం లేక ఇబ్బంది పడుతున్నారని గ్రామస్తులు టిడిపి ఇంచార్జి గొట్టిపాటి లక్ష్మీ దృష్టికి తీసుకువచ్చారు. రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ సహకారంతో, ఇన్చార్జి గొట్టిపాటి లక్ష్మి అద్దంకి డిపో మేనేజర్ తో ఇటీవల మాట్లాడగా, బస్ సౌకర్యం కల్పించి మారేళ్ళ నుండి నేడు విద్యార్థులకు స్పెషల్ బస్ ప్రారంభించారు. దీంతో ఏళ్ల తరబడి విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యకు శాశ్వత పరిష్కారం దొరికిందంటూ గ్రామస్తులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. బస్ సౌకర్యం కల్పించిన ఇంచార్జ్ గొట్టిపాటి లక్ష్మి, యువ నాయకులు లలిత్ సాగర్ లకు గ్రామస్తులు కృతజ్ఞతలు తెలియజేస్తున్నారు.

# మట్టి గణపతి విగ్రహాలను సిద్ధం

### ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరిన అళహరి సుధాకర్



**కావలి : పెన్ పవర్ న్యూస్ సెప్టెంబర్ 4**

కావలి జనసేన పార్టీ కార్యాలయంలో వినాయకచవితి పండుగ సందర్భంగా జనసేన పార్టీ అధినేత, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఆశయాలకు అనుగుణంగా పర్యావరణ పరిరక్షనకు అనుగుణంగా 1000 కి పైగా బంకమట్టితో తయారు చేసిన వినాయక విగ్రహాలను కావలి జనసేన పార్టీ ఇంచార్జ్ అళహరి సుధాకర్ వారి కార్యాలయంలో సిద్ధం చేసి ఉంచారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ ఇటీవల తమ అధినేత పవన్ కళ్యాణ్ పుట్టినరోజు సందర్భంగా కావలి నియోజకవర్గంలో ఆక్సిజన్ ఇచ్చే వేలాది మొక్కలను పంపిణీ చేయడం జరిగిందన్నారు. వినాయక చవితి సందర్భంగా వాతావరణాన్ని కాలుష్యం చేయకుండా ఉండాలని ఉద్దేశంతో బంక మట్టి వినాయక ప్రతిమలను నియోజకవర్గ ప్రజలకు అందించడం జరుగుతుందన్నారు. ఈ బంక మట్టి వినాయక విగ్రహాలలో ఆక్సిజన్ విడుదల చేసే వివిధ రకాల మొక్కలు వచ్చేలా విత్తనాలను ఉంచడం జరిగిందన్నారు. విగ్రహాలను నీటిలో కాకుండా భూమిలో నిమర్జనం చేస్తే అక్కడ చెట్టు వస్తుందన్నారు. ఈ అవకాశాన్ని కావలి ప్రజలు, జనసేన నాయకులు, జనసైనికులు, వీరమహిలలు సద్వినియోగం చేసుకోవాలని ఆయన ఈ సందర్భంగా పిలుపునిచ్చారు.ఈ కార్యాక్రములో కో ఆర్డినేటర్ సుధీర్, నాయకులు శ్రీను, మండ శ్రీను, కొప్పొలు లక్ష్మి, ఇంటూరి ప్రసన్న, యామిని తదితరులు పాల్గొన్నారు.

# రహదారి భద్రత మనందరి బాధ్యత

## నిబంధనలు అతిక్రమిస్తే చర్యలు తప్పవు -ఆటో డ్రైవర్లకు అవగాహన జిల్లా ఎస్పీ ఏఆర్ దామోదర్





**ఒంగోలు పెన్ పవర్ సెప్టెంబర్ 4**

ఆటో డ్రైవర్లు తప్పనిసరిగా రోడ్డు భద్రతా మరియు ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని,రోడ్డు సేఫ్టీ,ట్రాఫిక్ నియమాలపై ఆటో డ్రైవర్స్, యజమానులకు అవగాహన జిల్లా ఎస్పీ ఏ ఆర్ దామోదర్ అవగాహన కల్పించారు. నిబంధనలు పాటించకుంటే ఆటోలను సీజ్ చేస్తామని, ఆటో డ్రైవర్లు ప్రయాణికులను ఇబ్బందులకు గురి చేసినా, మహిళలు/పిల్లలు పట్ల అసభ్యకరంగా ప్రవర్తించినా కఠిన చర్యలు తప్పవని, రహదారి భద్రత మనందరి భాద్యత రోడ్డు ప్రమాదాలు, నేరాల నియంత్రణలో ఆటో డ్రైవర్లు పోలీసులకు సహకరించాలని అన్నారు.జిల్లాలో రోడ్డు ప్రమాదాల నివారణ చర్యల్లో భాగంగా రోడ్డు భద్రతా,ట్రాఫిక్ నియమాలపై ఒంగోలు నగరంలోని ఆటో డ్రైవర్లు, యజమానులకు బుధవారం పోలీస్ కల్యాణ మండపంలో అవగాహన కల్పించి వారికి పలు సూచనలు చేశారు.ఆటో డ్రైవర్లకు ట్రాఫిక్ పరమైన సమస్యలు,ప్రయాణికులు ఎదుర్కొంటున్న ఇబ్బందులు అడిగి తెలుసుకున్నారు.ఆటో డ్రైవర్లు యొక్క సంక్షేమం కొరకు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై,కొత్త వాహన చట్టాలపై కూడా అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ ఏ ఆర్ దామోదర్ మాట్లాడుతూ ప్రతి ఒక్క మనిషిలో ఆత్మ గౌరవం ఉండాలని,ఆటో డ్రైవర్ల వృత్తిని జాగ్రత్తగా,గౌరవంగా నిర్వహించాలని,ఆటో డ్రైవర్లు నిబంధనలు మేరకు నడుచుకుంటే రహదారి ప్రమాదాలు తగ్గడమే కాకుండా చాలా వరకు ట్రాఫిక్ అవాంతరాలు ఉండవన్నారు. ఆటో డ్రైవర్లు రోడ్డు సేఫ్టీ,ట్రాఫిక్



రూల్స్ అవగాహనతో ఉండి ట్రాఫిక్ సిగ్నల్ లైట్లను,రోడ్డు ట్రాఫిక్ ఆంక్షలను పాటించాలన్నారు.డ్రైవ్ చేసే ఆటోలకు రిజిస్ట్రేషను పత్రం, డ్రైవింగు లైసెన్సు, ఇన్సూరెన్సు,కాలుష్యం నియంత్రణకు,పొల్యూషన్ ధృవ పత్రం తప్పనిసరిగా ఉండాలన్నారు.ఆటో డ్రైవర్లు తప్పకుండా యూనిఫాం ధరించాలని,ప్రయాణికులతో మర్యాదగా నడుచుకోవాలని, నిర్లక్ష్యంగా, సెల్ ఫోన్ మాట్లాడుతూ,మద్యం సేవించి, అతి వేగంగా,ఓవర్ లోడుతో ఆటోలు నడిపే వారిపై కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు ముఖ్య కూడళ్ళలో ఆటోలను అస్తవ్యస్తంగా నిలిపి ఇతర వాహనాల రాకపోకలకు, ప్రజలకు ఇబ్బందులు తలెత్తకుండా ఆటోలను పార్కింగ్ ఏరియాల్లో సక్రమంగా క్రమ పద్ధతిలో నిలుపుకోవాలన్నారు.ఆటోలకు నెంబర్ ప్లేట్లు యం.వి యాక్ట్ నిబంధనల ప్రకారం ఉండాలని, ప్రతి ఒక్క ఆటో విధిగా పోలీస్ ఐడెంటిఫికేషన్ నెంబర్, రేడియం స్టిక్కర్స్ కలిగి ఉండాలని,ఎవరైనా వస్తువులు ఆటోలో మర్చిపోతే వెంటనే స్థానిక పోలీసులకు అప్పగించాలన్నారు.ప్రాణం ఎంతో విలువైనదని,మన మీద కుటుంబం ఆధారపడి ఉంటుందని దృష్టిలో ఉంచుకొని ప్రతీ ఆటో డ్రైవరు రహదారి భద్రత నియమాలు పాటించాలి.రహదారి భద్రత మనందరి భాద్యత అని, రోడ్డు ప్రమాదాల నివారణకు పోలీసుశాఖకు సహకరించాలని కోరారు. డ్రైవర్లు ట్రాఫిక్ నిబంధనలు పాటించకపోయినా, ఆటోల్లో ప్రయాణించే మహిళలు, పిల్లలు పట్ల అసభ్యకరంగా ప్రవర్తించినా లేదా ఇతర చట్టవ్యతిరేక/అసాంఘిక పనులకు పాల్పడితే చట్ట ప్రకారం కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.మీ అందరి సహకారంతో ట్రాఫిక్ సమస్యలు,నేరాలు జరగకుండా చూడవచ్చని, ఏవైనా చట్టవ్యతిరేక/అసాంఘిక కార్యకలాపాలు, అనుమానిత వ్యక్తులపై సమాచారం ఉంటే వెంటనే డయల్ 112/100 లేదా పోలీస్ వాట్సాప్ నెంబర్ 9121102266 ద్వారా సమాచారం అందించాలని ప్రకాశం జిల్లా ఎస్పీ ఏ ఆర్ దామోదర్ తెలిపారు.రోడ్డు భద్రత,ట్రాఫిక్ నియమ నిబంధనలపై ఆటో డ్రైవర్లతో జిల్లా ఎస్పీ ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో ఒంగోలు డిఎస్పీ ఆర్.శ్రీనివాసరావు, ఎస్బి ఇన్స్పెక్టర్ రాఘవేంద్ర, ఒంగోలు ట్రాఫిక్ సీఐ పాండు రంగారావు,ఒంగోలు వన్ టౌన్ సీఐ నాగరాజు,తాలూకా సిఐ అజయ్ కుమార్,ఆర్ఐలు రమేష్ కృష్ణన్,సీతారామరెడ్డి, ట్రాఫిక్ ఆర్ ఎస్సైలు సిబ్బంది పాల్గొన్నారు.

## ఎంఇఓ గోవర్ధన్ ఆధ్వర్యంలో కోఆర్డినేటర్ సమావేశం నిర్వహణ

### పాల్గొన్న వెల్ఫేర్లు, హెచ్.ఎంలు, ఎస్ఎంసీ చైర్మన్లు





**గుడ్లూరు, పెన్ పవర్, సెప్టెంబర్ 04:**

మండల కేంద్రమైన గుడ్లూరులోని ఎం.ఆర్.సీ కార్యాలయము నందు మిడ్ డే మీల్స్ మరియు టాయిలెట్ ఫోటో క్యాప్చర్ పైన ఎంఈఓ-2 గోవర్ధన్ ఆధ్వర్యంలో కోఆర్డినేటర్ సమావేశం బుధవారం జరిగింది. ఈ సమావేశానికి పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఎస్ఎంసీ చైర్మన్లు, వెల్ఫేర్ అసిస్టెంట్లు పాల్గొన్నారు. ముఖ్యఅతిథిగా ఇంచార్జి ఎంపీడీఓ వెంకటేశ్వరరావు హాజరై పలు సూచనలు చేశారు. కస్తూర్బా గాంధీ బాలికా విద్యాలయం(కేజీబీవీ), బసిరెడ్డిపాలెం, చినలాటిరిఫి, గుడ్లూరు, చేవూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలకు చెందిన ప్రధానోపాధ్యాయులతో పాటుగా, మండలంలోని అన్నీ ప్రాథమిక, ప్రాథమికొన్నత స్కూల్స్ ప్రధానోపాధ్యాయులు మరియు మండలంలోని 16 సచివాలయాలకు చెందిన వెల్ఫేర్ అసిస్టెంట్స్ హాజరయ్యారు. కొన్ని స్కూల్స్ ఎస్.ఎం.సీ చైర్మన్ లు హాజరు అయినారు. ఈ సంధర్భంగా ఎంఇఓ గోవర్ధన్ మాట్లాడుతూ నిరంతరం ప్రతీ స్కూల్ శుభ్రంగా ఉండేలా చూసుకోవాలని, టాయిలెట్లు శుభ్రంగా ఉండేలా చూసుకొని, వాటిని ఎప్పటికప్పుడు తనికీ చేసి ఆయాకి చెప్పి శుభ్రంగా ఉంచే బాధ్యత ప్రతి ఒక్కరూ తీసుకోవాలని, ఇదే ఈ సమావేశం ముఖ్య ఉద్దేశ్యమని ఎంఇఓ గోవర్ధన్ తెలియజేశారు.

## అధికారులు తప్పు చేసి

# గిరిజన ఉద్యోగిని బలి చేయడం తగదు

### సమగ్ర విచారణ జరిపి న్యాయం చేయాలి లేకుంటే 9 వ తేదీ నుంచి కార్యాలయం ఎదుట నిరసన

### యానాదుల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు కెసి పెంచలయ్య

**కావలి పెన్ పవర్ న్యూస్ సెప్టెంబర్ 4**

కావలి తాహసీల్దార్ కార్యాలయంలో ఆఫీసు సబార్డినేట్ గా పని చేస్తున్న గిరిజన ఉద్యోగి చలంచర్ల సాయిబాబా పదవీ విరమణ విషయంలో అధికారులు తప్పులు చేశారని, దీనిని నుంచి తప్పించుకునేందుకు సాయిబాబాను బలి చేసేందుకు ప్రయత్నాలు చేస్తున్నారని ఈ సంఘటన పై సమగ్ర విచారణ జరిపి న్యాయం చేయకపోతే ఈ నెల 9 వ తేది నుంచి కావలి ఆర్డీవో కార్యాలయం ఎదుట నిరసన కార్యక్రమాలు చేపడతామని యానాదుల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు కెసి పెంచలయ్య పేర్కొన్నారు. బుధవారం పట్టణంలోని జర్నలిస్టు క్లబ్ నందు ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో సాయిబాబాతో కలిసి కెసి పెంచలయ్య మాట్లాడారు ఉద్యోగికి సంబంధించిన -ఎస్టాబ్లిష్మంట్ క్లర్క్ ఆధీనంలో ఉంటుందని,అలాంటప్పుడు ఇతరులు దిద్దేందుకు అవకాశం ఎలా ఉంటుందని ప్రశ్నించారు. అలానే డ్రాయింగ్ ఆఫీసర్ జీతాల బిల్లు ఎలా పెట్టాడని,వీరిపై చర్యలు తీసుకోకుండా గిరిజన ఉద్యోగిపైనే కేసు పెట్టడం ఏమిటని నిలదీశారు. దీని వెనుక లక్షలు చేతులు మారినట్లు తెలుస్తుందని ఆరోపించారు. ఈ విషయంపై సమగ్ర విచారణ జరిపి భాద్యులందరిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేనియడల కావలి కార్యాలయం ముట్టడించేందుకు కూడా వెనుకాడబోమని తెలిపారు. ఈ విషయం పై గత కొద్ది రోజుల




క్రితం ఆర్డీవో ను యానాదుల సంక్షేమ సంఘం ద్వారా ప్రశ్నిస్తే అసలు మా కార్యాలయం కు కూడా రావద్దు అని అన్నారని రావద్దు అనటానికి ఈయన ఎవరు అని ప్రశ్నించారు. అలానే సాయిబాబా కు సంబంధించిన ఇంక్రిమెంట్ లు ,ఆయనకు రావాల్సిన అన్ని వెంటనే అందజేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సాయిబాబా భార్య మాజీ మున్సిపల్ చైర్మన్ చలంచర్ల దేవసేన, యానాదుల సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు మానికల మురళీ, ప్రధాన కార్యదర్శి మాకాని రవీంద్రబాబు, మహిళా అధ్యక్షురాలు చెంబేటి ఉష, రాష్ట్ర ఆర్గనైజింగ్ కార్యదర్శులు తిరివీధి సతీష్ చంద్ర, చలంచర్ల కలుగోలమ్మ, కత్తి ఆదిశేషయ్య పాల్గొన్నారు.

## వినాయకుడి విగ్రహ ఏర్పాట్లకు

# అనుమతులు తప్పనిసరి -సీఐ సుబ్బారావు



**పెన్ పవర్ త్రిపురాంతకం సెప్టెంబర్ 04**

ప్రకాశం జిల్లా ఎస్పీ దామోదర్ ఆదేశాల మేరకు వినాయక చవితి పండుగ సందర్భంగ త్రిపురాంతకం మండలం లోని వినాయకుడు విగ్రహాలు ఏర్పాటు చేసుకోవాలంటే పోలీసు వారి నుంచి ముందస్తుగా అనుమతి తప్పనిసరిగా తీసుకోవాలని సిఐ సుబ్బారావు తెలిపారు. వినాయక మండపం ఏర్పాటు కోసం ప్రజలు అగ్నిమాపక శాఖ, పుర పాలక శాఖ, విద్యుత్ శాఖ పోలీసు శాఖల నుంచి అనుమతులు తీసు కోవాలి. బుధవారం నాడు ప్రెస్ మీట్ సీఐ సుబ్బారావు మాట్లాడుతూ ప్రజలు సుఖ సంతోషాలతో వినాయక చవితి పండుగ జరుపుకోవాలని ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావు లేకుండా వినాయక చవితి పండగ జరుపుకోవాలని సీఐ సుబ్బారావు తెలిపారు.

వినాయక చవితి పండుగను ప్రశాంతంగా, ఎటువంటి అల్లర్లు జరగకుండా జరుపుకోవాలని సూచించారు.గ్రామాల్లో వినాయక చవితి పండుగ జరిపేందుకు వినాయక విగ్రహాలు ఏర్పాటు చేసే వారు అందుకు అవసరమైన జాగ్రత్తలను కూడా తీసుకోవాలన్నారు రాగద్వేషాలకు అతీతంగా, ఆనందోత్సవాల మధ్య పండుగను జరుపుకోవాలని సీఐ సుబ్బారావు సూచించారు. అలాకాకుండా వినాయక చవితి పండుగ సందర్భంగా ఎటువంటి గొడవలకు అల్లర్లకు పాల్పడిన, అటువంటి వారిపై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటామని సీఐ సుబ్బారావు హెచ్చరించారు.

## పుట్టినరోజు వేడుకల్లో పాల్గొన్న గిద్దలూరు ఎమ్మెల్యే ముత్తుముల

**గిద్దలూరు పెన్ పవర్ సెప్టెంబర్ 4**

గిద్దలూరు మండల జడ్పీటీసీ సభ్యులు బుడతా మధుసూదన్ కుమార్తెలు . యశస్విని మనస్విని" ల పుట్టినరోజు వేడుకల్లో గిద్దలూరు ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డి ' ఆదర్శ విద్యా సంస్థల అధినేత బుడతా తిమ్మయ్య లు ముఖ్య అతిధులుగా పాల్గోని, కేక్ కట్ చేసి చిన్నారులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియచేశారు.. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు మార్తాల సుబ్బారెడ్డి, మాజీ సర్పంచ్ దప్పిలి విజయ భాస్కర్ రెడ్డి, అర్ధవీడు జడ్పీటీసీ సభ్యురాలు చెన్ను విజయ సర్పంచులు, మాజీ సర్పంచులు, తెలుగుదేశం పార్టీ నాయకులు గ్రామస్తులు పాల్గోన్నారు.



## వరద బాధితులకు సహాయార్థం బిజెపి నాయకులు తిండి నారాయణరెడ్డి విరాళం





**దర్శి, పెన్ పవర్ సెప్టెంబర్ 4**

వరద బాధితులకు సహాయార్థ బిజెపి ప్రకాశం జిల్లా జనరల్ సెక్రటరీ తిండి నారాయణరెడ్డి తన వంతుగా 10116 చెక్కును టిడిపి యువ నాయకుడు కడియాల లలిత్ సాగర్, దర్శి ఎమ్మార్వో శ్రావణ్ కుమార్ లకు అందజేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## పొదిలిలో బిజెపి కార్యాలయం ప్రారంభం




**పొదిలి, పెన్ పవర్ సెప్టెంబర్ 4**

పొదిలిలో బుధవారం నాడు భారతీయ జనతా పార్టీ కార్యాలయం ప్రారంభించారు స్థానిక విశ్వనాధపురం లోని బెల్లంకొండ నగర్ లో బిజెపి కార్యాలయాన్ని ఆ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి బెల్లంకొండ విజయలక్ష్మి లాంఛనంగా ప్రారంభించారు ఈ సందర్భంగా విజయలక్ష్మి మాట్లాడుతూ దేశవ్యాప్తంగా బిజెపి సభ్యత్వ నమోదు ప్రక్రియ ప్రారంభమైందన్నారు అందులో భాగంగా పొదిలి నుండి కూడా సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని చేపడుతున్నట్లు ఆమె తెలిపారు భారతీయ జనతా పార్టీ ఆశయాలను గౌరవించేవారు, దేశభక్తి కలిగిన వారు బిజెపిలో సభ్యత్వం పొందవచ్చు అన్నారు ప్రపంచంలో భారతదేశ గౌరవాన్ని పెంపొందించిన ఘనత భారత ప్రధాని నరేంద్ర మోడీకే దక్కుతుందన్నారు ప్రధాని నరేంద్ర మోడీ పాలనలో భారతదేశం అన్ని రంగాల్లో ముందుకు సాగుతుందని విజయలక్ష్మి చెప్పారు ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు మాగులూరి రామయ్య, డి రమణారెడ్డి, పి నారాయణ, ఎస్ కోటేశ్వరరావు, సిహెచ్ శ్రీనివాసరావు, ఎస్ వి కోటేశ్వరరావు, పి ఎల్ నారాయణ తదితరులు పాల్గొన్నారు.

## ఆంధ్రప్రదేశ్ జర్నలిస్ట్ యూనియన్ (ఏపీ జేయు) ఆధ్వర్యంలో కావలి డివిజన్ కమిటీలు




**కావలి, పెన్ పవర్ న్యూస్ సెప్టెంబర్ 4**

కావలి పట్టణంలో స్థానిక రైల్వేరోడ్డు ఉన్న జర్నలిస్ట్ క్లబ్ లో బుధవారం ఆంధ్రప్రదేశ్ జర్నలిస్టుల యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గాదంశెట్టి శేఖర్ బాబు, మరియు జిల్లా అధ్యక్షులు మనపాటి చక్రవర్తి, జిల్లా ప్రధాన కార్యదర్శి గర్రె వెంకటేశ్వర్ల, ఆధ్వర్యంలో పాత్రికేయులతో సమావేశాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కావలి డివిజన్ పరిధిలో ఉన్న(ఏపీ జేయు) జర్నలిస్టులు ఆంధ్రప్రదేశ్ జర్నలిస్టుల యూనియన్ సభ్యులకు యూనియన్ ను బలోపేతం చేసేందుకు డివిజన్ పరిధిలో ఐదు మంది సభ్యులను నియమించారు ఏనుగుల సంజీవ్ రెడ్డి,వూరిటీ గోవిందు, శ్రీనీక్, అరవింద్,గౌరవ అధ్యక్షులు మస్తాన్ గౌరవ అధ్యక్షులు, ఉప ప్రధాన కార్యదర్శులను నియమించడం జరిగింది. త్వరలో జరగబోయే జిల్లా మీటింగ్ లో పూర్తి కార్యవర్గాన్ని ఎన్నుకుంటారని ఆంధ్రప్రదేశ్ జర్నలిస్టుల యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శేఖర్ బాబు తెలిపారు.ఈ కార్యక్రమంలో కావలి డివిజన్ ఆంధ్రప్రదేశ్ జర్నలిస్ట్ యూనియన్ సభ్యులు పాల్గొన్నారు.

On behalf of Printed, Published and owned by GANTYADA APPA RAO, Published at D.NO: 49-1-35, Miriyalapalem Center, Railway Station Road, Ongole, Prakasam District -523001,Andhrapradesh. Printed by GANTYADA APPARAO, Printed At SRI SAI GANGA PRINTERS AND PUBLICATIONS, D.NO: 49-1-35, Miriyalapalem Center, Railway Station Road, Ongole, Prakasam District -523001,Andhrapradesh. Editor: G.APPARAO, (Responsible for selection of news under the PRB Act ) RNI : APTEL/2014/58046 e-mail:penpower9@gmail.com

## పొదిలి పోలీసు అధికారులను కలసిన దేశం నాయకులు





**పొదిలి, పెన్ పవర్ సెప్టెంబర్ 4**

పొదిలి పోలీసు అధికారులను బుధవారం నాడు కొనకనమిట్ల మండలం తెలుగుదేశం నాయకులు మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు ఈ సందర్భంగా పొదిలి పోలీసు సర్కిల్ ఇన్స్పెక్టర్ టి వెంకటేశ్వర్లు, పొదిలి మండల పోలీసు సబ్ ఇన్స్పెక్టర్ వివేమనలను శాలువలతో సత్కరించి, తమ శుభాకాంక్షలు తెలియజేశారు పొదిలి సీఐ, ఎస్ ఐ లను కలసిన వారిలో మాజీ ఏఎంసీ చైర్మన్ చప్పిడి రామలింగయ్య, గుడ్ల గట్టు గ్రామ సర్పంచ్ సుఖదేవ్, మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు ఎం బాబురావు, మాజీ మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షు లు రామిరెడ్డి, వెంకటనారాయణ చౌదరి, మువ్వ కాటంరాజు తదితరులు ఉన్నారు.

## ఘనంగా కల్వకుంట్ల చంద్రసేన గుప్తా జయంతి ఉత్సవాలు





**కనిగిరి అర్సీఇన్చార్జి, పెన్ పవర్, సెప్టెంబర్ 4**

పట్టణంలోని జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాలలో కల్వకుంట్ల చంద్రసేన గుప్తా జయంతి ఉత్సవాలను వాసవి క్లబ్స్ (గ్రూప్స్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా కనిగిరి వాసవి వనిత క్లబ్, వికేఎస్పి క్లబ్ ఆధ్వర్యంలో విద్యార్థినిలకు మోటివేషన్ తరగతులను నిర్వహించారు. ఈసందర్భంగా ట్రైనర్ సాదు ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరు తల్లిదండ్రుల పట్ల ప్రేమానురాగాలు కలిగి ఉండాలని, పెద్దలను గౌరవించాలని అన్నారు. మహిళలు ఎటువంటి పరిస్థితులైన ధైర్యంగా ఎదుర్కోవాలని ఆయన అన్నారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు కలవ విజయలక్ష్మి, రీజనల్ చైర్ పర్సన్ మునగా ఉమా శివలక్ష్మి, రీజనల్ సెక్రెటరీ రాచర్ల వెంకట నరేష్ కుమార్, పలువురు క్లబ్ ప్రెసిడెంట్లు, సెక్రటరీలు, ట్రెజరర్లు తదితరులు పాల్గొన్నారు.

# ఆపత్కాలంలో సేవాహస్తం

### విపత్తు వేళ ప్రజలు సేవా కార్యక్రమాల్లో భాగస్వాములు కావాలి

### ప్రెస్‌క్లబ్ సేవలు ప్రశంసనీయం -ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు

### విజయవాడ వరదబాధితులకు ప్రెస్‌క్లబ్ చిలకలూరిపేట వితరణ











**చిలకలూరిపేట పెన్ పవర్ ప్రతినిధి సెప్టెంబర్ 04**

ఆపదలో ఉన్నవారికి తామున్నాంటూ భరోసా ఇస్తూ ఆహారాన్ని, మంచినీటిని అందజేస్తున్న ప్రెస్ క్లబ్ చిలకలూరిపేట సేవలు ప్రశంసనీయమని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు, మాజీ మంత్రి, ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు చెప్పారు. విజయవాడలో వరద విపత్తులో చిక్కుకొని అలమటిస్తున్న బాధితుల కోసం ప్రెస్ క్లబ్ చిలకలూరిపేట, దాతల సహాకారంతో 1000 మందికి సరిపడ విజిటేబుల్ పలావు, మంచినీటి బాటిళ్లను బుధవారం తరలించారు. ఆహారాన్ని తీసుకువెళ్లే వాహనాన్ని ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బాధితుల వేదనలను, వారి కష్టాలను వెలుగులోకి తెచ్చే పాత్రికేయులు తాము సైతం అంటూ సేవా కార్యక్రమాలు చేపట్టడం అభినందనీయమన్నారు. కష్టాల్లో ఉన్నవారికి నిడనవుతూ, ఆపదలో ఉన్నవారికి తోడౌతూ ప్రజలు కూడా సేవా కార్యక్రమాల్లో భాగస్వాములు కావాలని పిలుపు నిచ్చారు. విపత్తు వేళ ఆపదలో ఉన్నవారికి ఆపన్నహస్తం అందించటంలోనే మానవత్వం ఇమిడి ఉంటుందన్నారు. విజయవాడలోని పరిస్థితులు తమను కలిచి వేశాయని, బాధితులకు తమ వంతుగా సహాయ, సహాకారులు అందించటానికి దాతల సహకారంతో ఆహారాన్ని, మంచినీటిని అందజేస్తున్నామని ప్రెస్ క్లబ్ చిలకలూరిపేట అధ్యక్షులు అడపా అశోక్ కుమార్ చెప్పారు. క్లబ్ సభ్యులు సైతం ఈ కార్యక్రమంలో పాలు పంచుకున్నారని వెల్లడించారు. కార్యక్రమంలో ... ప్రెస్ క్లబ్ చిలకలూరిపేట ఆధ్వర్యంలో సహకారం అందించిన దాతలు గర్రె. బాబురావు.కేవి కోటీశ్వరరావు. ఎన్. హనుమంతరావు. దొరడ్ల. కోటేశ్వరావు. కే. శ్రీనివాసరావు. ప్రత్యేక అభినందనలు ప్రెస్ క్లబ్ తరుపున తెలియజేశారు. నడుము లోతు వరద నీటిలో సైతం ప్రెస్ క్లబ్ సభ్యులతో కలసి ఆహార పొట్లాలు,మంచినీటి బాటిళ్లను అందజేసిన తెలుగుదేశం పార్టీ నాయకులు. షేక్ అజారుద్దీన్. అబ్దుల్ రౌఫ్. జి .సీ.యూత్ సభ్యులు షేక్ కరిముల్లా. మజరుద్దీన్ . మహమ్మద్ రఫీ.మహమ్మద్ మాలిక్.మన్సూర్. సాదిక్. అల్లా ఉద్దీన్.మటన్ సుభాని లకు ధన్యవాదాలు తెలిపారు ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ . సెక్రటరీ షేక్ దరియావలి కోశాధికారి కొచెర్ల చందు. సభ్యులు సుందర బాబు. రావి పాటి రాజా.సాంబశివరావు. తదితరులు పాల్గొన్నారు.

## నిత్యావసర ధరలు తగ్గించాలని కోరుతూ సిపిఐ ఆధ్వర్యంలో ధర్నా

**కావలి, పెన్ పవర్ న్యూస్ సెప్టెంబర్ 4**

నిత్యావసర వస్తువుల ధరలు పెట్రోల్, డిజిల్,వంట గ్యాస్, ధరలు తగ్గించాలని కేంద్ర ప్రభుత్వం ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేఖంగా సిపిఐ జాతీయ సమితి పిలుపులో బాగాంగ ఉదయగిరి బ్రిడ్జి సెంటర్ లో సిపిఐ పార్టీ ఆద్వర్యంలో బుధవారం దర్నా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యదర్శి దామా అంకయ్య మాట్లాడుతూ నిత్యం నిత్యావసర వస్తువులు ధరలు చుక్కలనంటుతున్నాయని నిత్యావసర వస్తువులతోపాటు కురగాయల ధరలు కుడ అకాశాన్ని తాకుతున్నాయని పేద సామాన్య మద్యతరగతి ప్రజలు ఏం కోనేట్టు ఏం తినేట్టు లేదని పెట్రోల్ డిజిల్ వంట గ్యాస్ ధరలను కేంద్రంలోని మోడీ ప్రభుత్వం ఇబ్బడిముబ్బడిగా పెంచిందని పేదల అదాయం పెరగకుండా ధరలు విపరీతంగా పెరగడంతో ప్రజా జీవనం అస్తవ్యస్థంగా మారుతోందని తెలిపారు. అదిక ధరలు తగ్గింపు హామిలు ఎన్నికల ప్రచారానికే పరిమిత మయ్యాయని ప్రజా పంపిని వ్యవస్థ ద్వారా 14 రకాల నిత్యావసర వస్తువులను ఇవ్వాల్సిన ప్రభుత్వాలు నాసిరకం బియ్యం పంపిణితో సరిపెట్టేస్తున్నారు అని కేంద్రంలో అదికారంలో ఉన్న మోధీ సర్కార్ కార్పొరేట్ గుత్త పెట్టుబడిదారుల అడుగులకు మడుగులొత్తుతూ పాలన సాగిస్తోందే తప్ప




ప్రజా జీవన ప్రమాణాల పెరుగుదలకు ఏ మాత్రం ప్రయత్నించటం లేదు అని కొత్త రేషన్ కార్డుల మంజురుకు జనాభా లెక్కలతో ముడిపెడుతూ రేషన్ కార్డులు కుదించే యోచనలో ప్రభుత్వాలున్నాయని పేదరిక నిర్మూలన తోపాటు ప్రజలకు పౌష్టికాహారం అందించే బాద్యత నుండి ప్రభుత్వాలు తప్పుకునేందుకు చూస్తున్నాయి అని అన్నారు. 2011 జనాభా ప్రాతిపదికన దేశవ్యాప్తంగా 80.48 కోట్లు రేషన్ కార్డులుండగా మన రాష్ట్రంలో అంత్యోదయ కార్డులతో కలిపి 89.25 లక్షల రేషన్ కార్డులు ఉన్నాయి అని 2024 దేశంలో రేషన్ కార్డుల కోసం దరఖాస్తు చేసుకొని ఎదురుచూస్తున్నారు 13 కోట్లకుపైగా ఉన్నారు అని కేంద్రంలో అదికారం చేపట్టిన 100 రోజుల్లో ధరల భారాలు తగ్గిస్తామంటూ 2014 ఎన్నికలకు ముందు నరేంద్ర మోదీ ఇచ్చిన హామీలు 10 ఏళ్ళు దాటిప్పటికి అమలుకు నోచుకోలేదు అన్నారు. ధరల స్థీరీకరణ నిధి రైతుల పంటలకు గిట్టుబాటు వంటి హామిలు ఏ ఒక్కటీ నేరవేర్చలేదు జన జీవనాన్ని అస్తవ్యస్టం చేస్తున్న అదిక ధరలను అరికట్టి పెరిగిన ధరలను తగ్గించాలని ధరల స్థిరికరణకు బడ్జెట్ లో గలతగు నిధులు కేటాయించి సక్రమంగా వినియోగించాలని అర్హులైన వారందరికి రేషన్ కార్డులు ఇవ్వాలి అని ప్రజా పంపిణి వ్యవస్థను పటిష్టపరచి కేరళ తరహాలో నిత్యావసర వస్తువులను సబ్సిడీ రేట్లకే చౌకడిపోల ద్వారా అందించాలి అని పెట్రోల్ డిజిల్ ధరలు తగ్గించాలని రేషన్ కార్డుదారులకు ఈకేవైసి ప్రక్రియ సులభతరం చేసి సరైనా ఏర్పాటు చేయాలని కోరారు. ఈ కార్యక్రమనికి సిపిఐ సినీయర్ నాయకులు బలిజపల్లి వేంకటేశ్వర్లు, దమ్ము దర్గాబాబు, పి బోసు,కె నరసింహారావు, తదితరులు పాల్గొన్నారు.

# పరామర్శలకు రాజకీయ యాత్రలకు జగన్ తేడా తెలుసుకోవాలి

### విజయవాడలో రెండో రోజు వరద పరిస్థితి, పునరావాస కార్యక్రమాలు పర్యవేక్షించిన ప్రత్తిపాటి









**చిలకలూరిపేట పెన్ పవర్ ప్రతినిధి సెప్టెంబర్ 04:**

వైకాపా అధ్యక్షుడు జగన్ రెడ్డి పరామర్శ - రాజకీయ యాత్రలకు తేడా తెలుసుకుంటే మేలని హితవు పలికారు మాజీమంత్రి, తెలుగుదేశం పార్టీ చిలకలూరిపేట ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు. ఏదో వచ్చామంటే వచ్చామన్నట్లుగా రెండుసార్లు విజయవాడ వరద బాధితుల వద్దకు వచ్చిన మాజీ సీఎం జగన్ రెడ్డి తీరు, మాటలు చూస్తే ప్రజలే చీ కొడుతున్నారన్నారు. సహాయ చర్యల్లో ప్రభుత్వం విఫలమైందన్న జగన్ వ్యాఖ్యలపై ఈ మేరకు తీవ్రస్థాయిలో స్పందించారాయన. ముఖ్యమంత్రి చంద్రబాబు మూడు రోజులుగా విజయవాడ కలెక్టరేట్‌లోనే ఉండి సహాయచర్యల ను పర్యవేక్షిస్తుంటే దానిని కూడా వక్రీకరించేలా మాట్లాడుతున్న వైకాపా నేతలు, జగన్ మానసిక స్థితిపైనే అనుమానాలు కలుగుతున్నాయన్నారు. విజయవాడ పశ్చిమ నియోజకవర్గంలో రెండో రోజు బుధవారం కూడా ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు వరద పరిస్థితి, పునరావాస కార్యక్రమాలను పర్యవేక్షించారు. క్షేత్రస్థాయిలో అధికార యంత్రాంగానికి సూచనలు, సలహాలు ఇస్తూ బాధితులకు సకాలంలో సాయం అందేలా చూశారు. మంత్రి అచ్చెన్నాయుడు, మాచర్ల ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మారెడ్డి, బీజేపీ నాయకుడు పాతూరి నాగభూషణంతో వరద ప్రభావిత ప్రాంతాల్లో సహాయక చర్యలను పర్యవేక్షించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశాల మేరకు బుధవారం విజయవాడ పశ్చిమ నియోజకవర్గ పరిధిలోని 45వ డివిజన్ లో విస్తృతంగా పర్యటించారు. సితార జంక్షన్, జోజినగర్, కబేళా సెంటర్, రోటరీనగర్, తదితర ప్రాంతాల్లో బాధితులకు అందుతున్న సాయాన్ని అడిగి తెలుసుకున్నారు. అవసరమైన చోట్ల బాధితులకు ఆహారం, నీళ్లు అందేలా దిశానిర్దేశం చేస్తూ ముందుకు సాగారు. వరద బాధితుల నుంచి అందుతున్న ఫిర్యాదులను ఎప్పటికప్పుడు సీఎం చంద్రబాబు దృష్టికి తీసుకెళ్లి వాటి పరిష్కారానికి కృషి చేశారు. వరద బాధితులకు ఆహారం, తాగునీటి ప్యాకెట్లు అందుతున్న తీరుపై స్వయంగా పర్యవేక్షించారు. వరద బాధితుల ఇళ్ల వద్దకు వెళ్లి వివరాలు తెలుసుకున్నారు.

# పరిపాలన దక్షత బొజ్జల కుటుంబానికే చెల్లు

## నాడు కుటుంబ పాలన.... నేడు ప్రజాపాలన...టిడిపి నాయకులు



**పెన్ పవర్ - శ్రీ కాళహస్తి, సెప్టెంబరు 04**

తెలుగుదేశం పార్టీ అంటే నీతి నిజాయితికి మారు పేరు అని అటువంటి తెలుగుదేశం పార్టీలో శ్రీ కాళహస్తి నియోజకవర్గం నుంచి అత్యధిక మెజార్టీతో ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్‌రెడ్డి గెలుపొందారు అని తెలిపారు. అటువంటి బొజ్జల సుధీర్ ది కుటుంబ పాలన అని బురదజల్లే ఆరోపణలు చేస్తే సహించేది లేదని టిడిపి నాయకులు వైసిపి నాయకులను హెచ్చరించారు. బుధవారం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో టిడిపి నాయకులు పట్టణ అధ్యక్షుడు విజయకయ,తిరుపతి పార్లమెంటు అధికార ప్రతినిధి చెంచయ్య నాయుడు, శ్రీ కాళహస్తి మండలం అధ్యక్షుడు కామేష్ యాదవ్, తిరుపతి పార్లమెంటు ఎస్టీ సెల్ అధ్యక్షుడు సుబ్బయ్య లు మాట్లాడుతూ శ్రీకాళహస్తి నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసిన నాయకుడు మాజీ మంత్రి దివంగత నేత బొజ్జల గోపాలకృష్ణారెడ్డి అని, మచ్చలేని నాయకుడిగా శ్రీకాళహస్తి ప్రజల్లో నిలిచిపోయిన నాయకుడు బొజ్జల గోపాలకృష్ణారెడ్డి అని, అటువంటి కుటుంబం నుంచి వచ్చిన బొజ్జల సుధీర్‌రెడ్డి పై నరంలేని నాలుక ఎటుపడితే అటు మాట్లాడుతుంది అన్న చందంగా వైసిపి విమర్శలు చేయడం సరికాదన్నారు. గత అయిదేళ్ళ వైసిపి పాలనలో శ్రీకాళహస్తి ఎంత వెనుకబడింది అనేది ప్రజలు గమనించి నియోజకవర్గ చరిత్రలో ఎన్నడూ లేనంత మెజారిటీతో బొజ్జల సుధీర్ రెడ్డి ని ప్రజలు ఎమ్మెల్యేగా గెలిపించారని తెలిపారు. టిడిపి పాలన వచ్చిన ఎనభై రోజుల పాలనలో శ్రీకాళహస్తీశ్వరాలయం ఎంత అభివృద్ధి చెందిందో శ్రీకాళహస్తి ప్రజలకు తెలుసున్నారు. పట్టణంలోని ఓటేరు కాలువలో పేరుకు పోయినా సిల్ట్ ను తొలగించడం జరిగింది. స్కిట్ ఇంజనీరింగ్ కాలేజిని మూసివేసిన ఘనత వైసిపికి దక్కిందన్నారు. దివంగత ముఖ్యమంత్రి బొజ్జల గోపాలకృష్ణారెడ్డి సతీమణి బొజ్జల బృందమ్మ ఆనాడు మంత్రి కామినేని శ్రీనివాస్‌తో మాట్లాడి శ్రీకాళహస్తికి దయాలస్సి ఆసుపత్రి వచ్చేలా చేశారని. ఏరియా ఆస్పత్రిని 100 పడకల ఆసుపత్రిగా మార్చడం జరిగిందని తెలిపారు. అలాగే కాలేజీలు, బిసి హాస్టల్స్ ఇలా అనేకం బొజ్జల గోపాలకృష్ణారెడ్డి హయాంలో వచ్చాయన్నారు. గత అయిదు సంవత్సరాల వైసిపి పాలనలోని అవినీతి ఎక్కడ బయట పడతాయోనని ఇలా టిడిపిపై విమర్శలు చేసి తప్పించుకోలేరన్నారు. రాజీవ్‌నగర్‌లో జరిగిన మీ అవినీతిపై అధికారులు తలలు పట్టుకుంటున్నారు. బొజ్జల కుటుంబం జోలికి వస్తే ఊరుకునేది లేదన్నారు. గత అయిదు సంవత్సరాలలో అభివృద్ధిలో శ్రీకాళహస్తిని ఇరవై సంవత్సరాల వెనక్కి నెట్టారన్నారు. రాజీవ్‌నగర్ ప్రజలకు వైసిపి పార్టీ ఆఫీసులో కూర్చొని పట్టాలు పంపిణి చేసింది మీరు కాదా అని ప్రశ్నించారు. తండ్రి,కూతురు, కుమారుడు, అత్త, భార్య, భావమరిది అందరు గత అయిదు సంవత్సరాలు ఎవరు పరిపాలించారో వారి విజ్ఞతకే వదిలేస్తున్నామన్నారు. ప్రజల బాగోగులు చూసుకునేందుకు అన్ని ఎమ్మెల్యే చూసుకోలేరని, అటువంటప్పుడు ప్రజలను పరామర్శించేందుకు, వారి సమస్యలు తెలుసుకునేందుకు ఎమ్మెల్యే తల్లి బొజ్జల బృందమ్మ, ఎమ్మెల్యే సతీమణి ప్రజా క్షేత్రంలోకి వెళ్లి ప్రజా సమస్యలు తెలుసుకొని, అయా సమస్యలను ఎమ్మెల్యేకు తెలిపి, వాటిని పరిష్కరించడం వైసిపికి మింగుడు పడటం లేదన్నారు. ఎదైనా సమస్య ఉంటే ఎమ్మెల్యేతో ప్రజా క్షేత్రంలో మాట్లాడాలని కోరారు. అభివృద్ధి గత ఎనభై రోజుల్లో ఎంత జరిగిందో ప్రజలు గమనిస్తున్నారన్నారు. వైసిపి పాలనలో అభివృద్ధికి నోచుకోని డ్రైనేజి కాలువులు, వీధి లైట్లు, హాస్టళ్ల అభివృద్ధి ఇలా అనేకం బొజ్జల సుధీర్‌రెడ్డి ఎమ్మెల్యే అయ్యాక వాటిని ఈ మూడు నెలల పాలనలోనే పరిష్కరించారని తెలిపారు. అధికారులకు ట్రాన్స్‌ఫర్స్ ఏవైనా ఇబ్బంది ఉంటే తెలియజేస్తే వారి సమస్యలను పరిష్కరించేందుకు పై అధికారులకు పంపిస్తామని ఎమ్మెల్యే తెలిపారన్నారు. ఎస్‌టిల అభివృద్ధికి ఎస్‌టిల ఏరియాలలో డెవలప్‌మెంట్ కింద సిమెంటు రోడ్లు వెయ్యాలని ఎమ్మెల్యే ఆదేశాలు ఇచ్చారన్నారు. కుటుంబ పాలన తెలుగుదేశం పాలనలో ఉండదన్నారు. గత నలభై ఏళ్లుగా బొజ్జల కుటుంబం అంటే ఒక బ్రాండ్, ఎక్కడా అవినీతి లేని పరిపాలన అని ప్రజలకు తెలుసు. గత వైకాపా పాలనలో భార్య శ్రీవాణి, కూతురు పవిత్రారెడ్డి, కుమారుడు ఆకాష్‌రెడ్డి, బావమరిది ఎస్ఎస్ఆర్, అత్త పాలన చేశారని, ఆ రోజు ఇసుకను వేలాది ట్రాక్టర్లు, లారీలలో ఇరత రాష్టలకు తరలించి సొమ్ము చేసుకున్నారని, భూ కబ్జాలు, రాజీవ్‌నగర్‌లో ప్లాట్లు అక్రమణలలో బుల్లెట్ జయశ్యామ్, మున్నా రాయల్, అంజూరు తారక శ్రీనివాసులు దాదాపు కొంత మంది ముఖ్య నాయకులు దోచేస్తే ఇవి మీడియాకు, పత్రికలకు కనపడలేదని, నాడు మీ తోటి పాత్రికేయుడు పై నాటి పాలకమండలి సభ్యుడు దాడి చేసి కొడితే ఎందుకు ప్రశ్నించ లేక పాయారు అని ప్రశ్నించారు. కుటుంబ పాలన అంటే గత 5 సంవత్సరాలలో చూపించింది ఎమ్మెల్యే మధుసూదన్‌రెడ్డి. ఆనాడు ప్రతి కార్యక్రమానికి పవిత్రరెడ్డి హాజరయ్యేవారన్నారు. సెంటు భూమి కబ్జా చేసినా నా గడప తొక్కవద్దని ఎమ్మెల్యే బొజ్జల సుధీర్‌రెడ్డి శ్రీకాళహస్తి టిడిపి నాయకులను హెచ్చరించారని, అటువంటి నాయకుడిపై ఆరోపణలు సరికాదన్నారు. వైసిపి ప్రభుత్వ హయాంలో బిసి హాస్టళ్ల అభివృద్ధికి నోచుకోలేదని, అది గమనించిన బొజ్జల సుధీర్‌రెడ్డి తన సొంత ఖర్చులతో హాస్టళ్ల అభివృద్ధికి శ్రీకారం చుట్టారని, హాస్టళ్ల విద్యార్థుల సమస్యలు పరిష్కరిస్తున్నారన్నారు. శ్రీకాళహస్తి అభివృద్ధే ధ్యేయంగా పనిచేస్తున్న బొజ్జల కుటుంబంపై విమర్శలు చేయడం తగదన్నారు. ఇప్పటికైనా వైసిపి నాయకులు వాస్తవాలు తెలుసుకొని మాట్లాడాలని హితవుపలికారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు చెలికం పాపిరెడ్డి, మిన్నల్ రవి, ఢిల్లీ బాబు,టిఎన్ఎస్ఎఫ్ నాయకులుకోబాక లక్ష్మణ్, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## శానిటరీ ఇన్స్పెక్టర్‌గా ఎం శ్రీనివాస రెడ్డి

**గిద్దలూరు పెన్ పవర్ సెప్టెంబరు 4**

గిద్దలూరు నగర పంచాయితీ శానిటరీ ఇన్స్పెక్టర్ గా ఎం శ్రీనివాస్ రెడ్డి నియామకం, ఎం.శ్రీనివాస్ రెడ్డి గతంలో అద్దంకి మున్సిపాలిటీ శానిటరీ ఇన్స్పెక్టర్ గా విధులు నిర్వహించారు గిద్దలూరు నగర పంచాయతీ మేనేజర్ గా బివి రంగారావు నియామకం. బీవీ రంగారావు గతంలో మార్కాపురం మున్సిపాలిటీ ఆర్.ఓ గా భాద్యతలు నిర్వహిస్తున్నారు.

## ఎందరో ఉత్తమ గురువులు.. అందరికి వందనాలు...!

**మండలంలో ఉత్తమ ఉపాధ్యాయులు వీరే... నేడు గురుపూజోత్సవం**

**కొయ్యూరు,పెన్ పవర్ సెప్టెంబర్4:**

'ఎందరో ఉత్తమ గురువులు, వారందరికీ వందనాలు' అంటూ గురుపూజోత్సవం సందర్భంగా ఉత్తమ ఉపాధ్యాయులను సన్మానించేందుకు మండల ఉపాధ్యాయులు సమాయత్తమవుతున్నారు. ఈ మేరకు గురువారం మండల కేంద్రంలోని గిరిజన భవన్ లో కార్యక్రమ నిర్వహణకు ఏర్పాట్లు చేసారు. మండలంలో ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపికైన గడుతురు వెంకటేశ్వరరావు (ఎంపీపీ ఎస్, డి. నిమ్మలపాలెం), జల్లి లక్ష్మి ( జిపిఎస్ టి డబ్ల్యు,అంతాడ ), పోతురాజు మురలీకృష్ణ ( ఎంపీపీ ఎస్, నూకరాయి తోట ), లోతా శ్రీరామలక్ష్మి ( జిపిఎస్,ఆర్. కంటారం ), వసపరి లీలావతి( జిపిఎస్, పి. మాకవరం ), శ్యామల



శకుంతల ( ఎంపీపీ ఎస్, కంటారం), దూసరి నాగమణి( ఎంపీపీ ఎస్, చింతలపూడి ), గొల్లపల్లి రాజశేఖర్( ఎంపీపీ ఎస్, ముక్కుడుపల్లి ) లను సన్మానించేందుకు మండల ఉపాధ్యాయ దినోత్సవ కమిటీ ఏర్పాట్లు చేశారు.

# వరద బాధితులకు విశాఖ నుంచి సహాయం

### జిల్లా నుంచి 71,500 అల్పాహార ప్యాకెట్లు, 68వేల భోజనం ప్యాకెట్లు

### లక్ష పాల ప్యాకెట్లు, 80 వేల వాటిర్ బాటిళ్లతో పాటు 48,500 రాత్రి భోజనం పార్శిళ్లు

### ట్రక్కుల ద్వారా తరలింపు ప్రక్రియను పర్యవే క్షించిన జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్









**విశాఖ సిటీ, పెన్ పవర్, సెప్టెంబర్ 04**

విజయవాడ వరద బాధితులకు విశాఖపట్టణం జిల్లా యంత్రాంగం బాసటగా నిలిచింది. వివిధ స్వచ్ఛంద సంస్థలు, ప్రభుత్వ శాఖల ఆధ్వర్యం లో అల్పాహారం, భోజనం, రాత్రి భోజనం, పులి హోర, పాలు, తాగునీరు, బిస్కెట్లు, రొట్టెలు, కొవ్వొత్తులు సమకూర్చి ప్రత్యేక వాహనాల ద్వారా విజయవాడ తరలించింది. పూర్తి ప్రక్రియను జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ పర్యవేక్షించారు. బాధితులకు అండగా నిలవాలని వివిధ సంస్థలకు, ప్రభుత్వ శాఖలకు సూచించగా చాలా మంది సానుకూలంగా స్పందించారు.మూడో తేదీన సింహాచలం దేవస్థానం వారు 10వేల పులిహోర ప్యాకెట్లను సమకూర్చారు. మధ్యాహ్న భోజనానికి లెమన్ రైస్ 10వేల ప్యాకెట్లను, రాత్రి భోజనం కోసం మరొక 9వేల ప్యాకెట్లను అందజేశారు. కనకమహాలక్ష్మి దేవస్థానం నుంచి మధ్యాహ్న భోజనం 8వేల ప్యాకెట్లను పంపించారు. అలాగే గీతం యూనివర్శిటీ నిర్వాహకులు రాత్రి భోజనం కోసం 10వేల పులిహోర ప్యాకెట్లను సిద్ధం చేసి పంపించారు. సాయిరాం పార్లర్ నిర్వాహకులు అల్పాహారం నిమిత్తం 5వేల పొంగల్ ప్యాకెట్లను సమకూర్చగా.. ఎస్.కె.ఎం. ఎల్. సప్లైస్ వారు 21,500 టమోటా బాత్ ప్యాకెట్లను అందజేశారు. అక్షయ పాత్ర నిర్వాహకులు మధ్యాహ్న భోజనం నిమిత్తం 10వేలు, రాత్రి భోజనం నిమిత్తం మరొక 10వేల పులిహోర ప్యాకెట్లను సమకూర్చారు. ఎస్.కె.ఎం.ఎల్. మధ్యాహ్న భోజనం కోసం సాంబార్ రైస్ 20 వేల ప్యాకెట్లు, పెరుగన్నం 20వేల ప్యాకెట్లు, రాత్రి భోజనం నిమిత్తం 19,500 కిచిడీ ప్యాకెట్లను అందజేశారు. నాలుగో తేదీ అవసరాలను దృష్టిలో పెట్టుకొని గీతం నిర్వాహకులు 10వేల పోహ ప్యాకెట్లను, అక్షయ పాత్ర వాళ్లు 10వేల పులిహోర ప్యాకెట్లను, సాయిరాం పార్లర్ వాళ్లు 5వేల ఉప్మా ప్యాకెట్లను, ఎస్.కె.ఎం.ఎల్. సప్లైస్, కృష్ణారెడ్డి క్యాటరింగ్ నిర్వాహకులు చెరొక 5వేల చొప్పున టమోటా బాత్ ప్యాకెట్లను అందజేశా రు. ఇదిలా ఉండగా డీఆర్డీఏ పరిధిలో 5వేల ఆహార పొట్లాలు, 1800 తాగునీటి బాటిళ్లు, 3వేల టెట్రా పాల ప్యాకెట్లు, 2000 బిస్కెట్ ప్యాకెట్లు రెండు లారీల సాయంతో విజయవాడ తరలించారు. అలాగే వివిధ సంస్థల సాయంతో నాలుగవ తేదీన జిల్లా నుంచి 20వేల తాగునీటి ప్యాకెట్లు, 80వేల వాటిర్ బాటిళ్లు, ఒక 1.3 లక్షల పాల ప్యాకెట్లు, 13వేల రొట్టెల ప్యాకెట్లు, 10వేల బిస్కెట్ ప్యాకెట్లు, 20వేల కొవ్వొత్తుల ప్యాకెట్లు, 20 వేల అగ్గిపెట్టల ప్యాకెట్లను జిల్లా యంత్రాంగం సమకూర్చి వివిధ ట్రక్కుల ద్వారా విజయవాడ తరలించింది. నాలుగో తేదీ సాయంత్రం కూడా కొన్ని సంస్థలు, అధికార యంత్రాంగం సాయంతో సమకూర్చిన పాలప్యాకెట్లను కూడా పంపించిం ది. ఈ ప్రక్రియనంతటినీ జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ ఆదేశాల మేరకు జిల్లా రెవె న్యూ అధికారి కె. మోహన్ కుమార్ పర్యవేక్షించారు.

## ఉపాధ్యాయులకు ఆటల పోటీలు



**పలమనేరు సెప్టెంబరు 04,(పెన్ పవర్):**

సెప్టెంబరు 5న గురువారం ఉపాధ్యాయుల దినోత్సవం పురస్కరించుకొని బుధవారం మండలంలో పనిచేస్తున్న ఉపాధ్యాయులకు మరియు ఉపాధ్యాయునిలకు ఆటల పోటీలను పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రాగణంలలో మండల విద్యాశాఖ అధికారిని లీలారాణి మరియు బాలసుందరంల చేతుల మీదుగా ఆటల పోటీలు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు మరియు ఉపాధ్యాయురాళ్లు ఆటల పోటీలలో ఉల్లాసంగా,ఉత్సాహంగా పాల్గొన్నారు. పోటీలు రసవత్తంగా జరిగాయి. ఇందులో వాలీబాల్,కబాడీ,డా ర్బాల్,ఇన్ అండ్ అవుట్ మరియు త్రోబాల్ పోటీలు జరిగాయి.విజయం సాధించిన విన్నర్స్ టీంకు ఎంఈఓలు ఇరువురు అభినందనలు తెలపారు.ఇందులో గవర్నమెంట్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు షంషీర్,పిఈటి లు అల్తాఫ్,ఆజామ్, అజయ్,షేక్ సాజీయా, కృష్ణవేణి పాల్గొన్నారు.

## వరద బాధితులకు సహాయార్థం విధులు నిర్వహిస్తున్న పామూరు తాసిల్దార్ రమణారావు



పెన్ పవర్ పామూరు సెప్టెంబర్ 04

ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాలు మేరకు జిల్లా కలెక్టర్ సూచనల మేరకు విజయవాడలోని వరద బాధితులకు సహాయార్థం విధులు నిర్వహిస్తున్న పామూరు తాసిల్దార్ రమణారావు . అక్కడ బాధితులకు ధైర్యన్ని నింపుతూ వారి అవసరాలను తీరుస్తూ సేవలందిస్తున్న తాసిల్దార్ రమణారావు.

## వరద బాధితుల సహాయక చర్యల్లో రెవిన్యూ అధికారులు



**పొదిలి, పెన్ పవర్ సెప్టెంబర్ 4**

రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లా కలెక్టర్ సూచనల ప్రకారం విజయవాడలో వరద బాధితుల సహాయక చర్యల్లో పొదిలి రెవెన్యూ అధికారులు పాల్గొన్నారు గత మూడు రోజుల నుండి రెవిన్యూ అధికారులు అక్కడే మకాం వేసి వరద బాధితుల గుండెల్లో ధైర్యాన్ని నింపుతూ, వారికి పునరావాస మార్గాలను చూపిస్తూ, ముందుకు సాగుతున్నారు. సహాయక చర్యల్లో పాల్గొన్న కనిగిరి రెవిన్యూ డివిజనల్ అధికారి ఎర్విన్ పొదిలి మండల తహసిల్దార్ ఎం వి కృష్ణారెడ్డి తోపాటు ఇన్చార్జి ఆర్ ఐ కె సుబ్బారావు, వీఆర్వో మురళిలను రాష్ట్ర ప్రభుత్వ ప్రత్యేక కార్యదర్శి సిసోడియా ప్రత్యేకంగా అభినందించారు.

## విద్యుత్ సమస్యలపై రైతులకు అవగాహన సదస్సు

**పెన్ పవర్ - తొట్టంబేడు.సెప్టెంబరు 04**

తొట్టంబేడు మండలంలోని బోనుపల్లి సబ్ స్టేషన్ నందు విద్యుత్ సరఫరా పై విద్యుత్ శాఖ ఏఈ బాలాజీ రైతులకు అవగాహన సదస్సును బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 33/11 కెవి విద్యుత్ సబ్టేషన్ నందు 11 కెవి ఫీడర్లు విద్యుత్ అంతరాయానికి గల కారణాలను వాటి నివారణ చర్యల గురించి తెలియజేశారు. విద్యుత్ ప్రమాదాల పట్ల రైతుల అప్రమత్తంగా ఉండాలన్నారు. విద్యుత్ శాఖ అంతరాయాలకు సంబంధించి రైతులు సహకరించాలని సందర్భంగా కోరారు. రైతులను వారి ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం సమస్యలను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బోనపల్లి లైన్మెన్ నాగరాజు సచివాలయం లైన్మెన్ శ్రీనివాసులు సబ్ స్టేషన్ సిబ్బంది భరత్ కుమార్ రమేష్ సురేష్ రైతులు మనోహర్ రెడ్డి చిన్న నాయుడు ప్రభాకర్ నాయుడు పండు మనీ పాపయ్య మారయ్య తదితరులు పాల్గొన్నారు.

